




RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 46 | బుధవారం 12 - 3 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 46 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 12 WEDNESDAY MARCH 2025 PAGES : 8 Rs :2-00


## శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎవరనేది చూడం



అమరావతి: శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక గంజాయి, డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతామని వెల్లడి మహిళా భద్రతకు శక్తి యాప్ రూపకల్పన చేశామని వివరణరాష్ట్రంలో శాంతిభద్రతలకు ఎవరైనా విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. శాసనసభలో శాంతిభద్రతల అంశంపై ఆయన ప్రసంగించారు. మహిళల రక్షణకు ప్రభుత్వం శక్తి యాప్‌ను అందుబాటులోకి తెచ్చిందని, ఆడబిడ్డల జోలికి వస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గత ప్రభుత్వం శాంతిభద్రతల పరిరక్షణలో పూర్తిగా విఫలమైందని, ప్రజలు స్వేచ్ఛగా తిరగలేని పరిస్థితులు నెలకొన్నాయని ఆయన విమర్శించారు.రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి వినియోగం పెరగడానికి గత పాలకుల నిర్లక్ష్యమే కారణమని చంద్రబాబు ఆరోపించారు. ఈ సమస్యను అరికట్టడానికి "ఈగల్" వ్యవస్థను ప్రవేశపెట్టామని, గంజాయి సాగును పూర్తిగా నిర్మూలించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన అన్నారు. గంజాయి సాగు చేసేవారికి ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. డ్రగ్స్ రవాణాను అడ్డుకోవడానికి సరిహద్దుల్లో ప్రత్యేక ఏజెన్సీలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.సోషల్ మీడియాలో అసభ్యకర రాతలు రాసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చంద్రబాబు హెచ్చరించారు. గత పాలకులు రాజకీయ లబ్ధి కోసం దిగజారి, మహిళలపై వ్యక్తిగత దూషణలు చేశారని ఆయన విమర్శించారు. ప్రస్తుతం అసెంబ్లీలో అర్థవంతమైన చర్చలు జరుగుతున్నాయని, తీవ్రవాదం అరికట్టడానికి, మత సామరస్యాన్ని పెంపొందించడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన పేర్కొన్నారు.పేదల భూములను కాపాడటానికి ప్రభుత్వం ల్యాండ్ గ్రాబింగ్ నిషేధ చట్టాన్ని తీసుకువస్తోందని చంద్రబాబు తెలిపారు. గత పాలకులు భూ మాఫియాకు పాల్పడ్డారని, ప్రభుత్వ, పేదల భూములను కొట్టేశారని ఆయన ఆరోపించారు. నేరాలను అరికట్టడానికి రాత్రి సమయంలో డ్రోన్ పెట్రోలింగ్, సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని, 26 సైబర్ సెక్యూరిటీ స్టేషన్లను నెలకొల్పుతున్నామని ఆయన అన్నారు.వివేకా హత్య కేసును గుర్తు చేస్తూ, రాజకీయ ముసుగులో నేరాలు చేసే వారిని ఉపేక్షించబోమని చంద్రబాబు స్పష్టం చేశారు. తన 45 ఏళ్ల రాజకీయ జీవితంలో హత్యా రాజకీయాలకు తావులేదని ఆయన తేల్చి చెప్పారు. నియోజకవర్గాల్లో శాంతిభద్రతల పర్యవేక్షణ ఎమ్మెల్యేల బాధ్యత అని, పోలీస్ యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తామని ఆయన అన్నారు.మహిళా భద్రతకు శక్తి యాప్ ఎంతగానో ఉపయోగపడుతుందని, ఆపదలో ఉన్న మహిళలు ఫిర్యాదు చేస్తే వెంటనే పోలీసులు స్పందిస్తారని చంద్రబాబు తెలిపారు. గత ప్రభుత్వం దిశా యాప్ పేరుతో ప్రజలను మోసం చేసిందని ఆయన విమర్శించారు. మహిళల భద్రత విషయంలో పోలీసులు అప్రమత్తంగా లేకపోతే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

## మంగళగిరి వాకర్‌కు గుడ్ న్యూస్ చెప్పిన మంత్రి నారా లోకేశ్



అమరావతి: మంగళగిరి వాసులకు మంత్రి నారా లోకేశ్ శుభవార్త చెప్పారు. ఎకో పార్కులో ఉదయం నడకకు వచ్చే వాకర్లకు ఇక ఉచిత ప్రవేశం కల్పిస్తున్నట్టు వెల్లడించారు. ఎన్నికల సమయంలో వాకర్స్ మిత్రులకు ఇచ్చిన హామీ మేరకు, ఎకో పార్కులో ప్రవేశ రుసుం ఎత్తివేస్తున్నట్టు నారా లోకేశ్ వెల్లడించారు. ఈ విషయాన్ని ఆయన సోషల్ మీడియా ద్వారా తెలియజేశారు. "ఎకో పార్కులో ప్రవేశ రుసుము తొలగించాల్సిందిగా వాకర్స్ మిత్రులు ఎన్నికల సమయంలో నన్ను కోరగా, మాట ఇచ్చాను. ఈ విషయమై ఇటీవల అటవీ అధికారులతో మాట్లాడాను. అయితే ఫారెస్టు శాఖ పార్కుల్లో రుసుం వసూలు కేవలం నిర్వహణ కోసమేనని, రాష్ట్ర వ్యాప్త పాలసీలో భాగమైనందున తొలగించడం వీలుకాదని చెప్పారు. అయితే, వాకర్స్ మిత్రులకు ఇచ్చిన మాటకు కట్టుబడి మంగళగిరి ఎకో పార్కులో మార్నింగ్ వాకర్స్ ద్వారా ఏటా లభించే రూ.5 లక్షల రూపాయలను నా వ్యక్తిగత నిధుల నుంచి చెల్లించాను. ఇకపై మంగళగిరి ప్రాంత వాసులు ఎటువంటి రుసుం లేకుండా ఉదయం 6 నుంచి 9 గంటల వరకు ఎకో పార్కులో నడక సాగించవచ్చు" అని తెలిపారు.

## ఆర్కే రోజాకు ఏపీ సర్కార్ షాక్? రూ.400 కోట్లపై ఏసీబీ విచారణ..!



అమరావతి: ఏపీలో వైసీపీ మాజీ మంత్రి ఆర్కే రోజాకు భారీ షాక్ ఇచ్చేందుకు కూటమి సర్కార్ సిద్ధమవుతోంది. గత వైసీపీ ప్రభుత్వంలో దాదాపు రూ.400 కోట్ల అవినీతికి సంబంధించి ఆమెను టార్గెట్ చేసేందుకు వ్యూహాత్మకంగా పావులు కదుపుతోంది. ఇందులో భాగంగా ఇప్పటికే అసెంబ్లీలో టీడీపీ ఎమ్మెల్యేలు ఈ వ్యవహారంపై ప్రభుత్వాన్ని లాంఛనంగా ప్రశ్నించడం, చర్యలు తీసుకుంటామని ప్రకటన చేయడం కూడా జరిగిపోయింది. దీంతో ఇప్పుడు ప్రభుత్వం ఏసీబీ దర్యాప్తుకు ఆదేశించబోతోంది.గత ఎన్నికలకు ముందు వైసీపీ ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రా పేరుతో ఓ కార్యక్రమం ఏర్పాటు చేసింది. ఇందులో భాగంగా యువతకు క్రికెట్ కిట్లు ఇచ్చి రాష్ట్రవ్యాప్తంగా పోటీలు నిర్వహించారు. ఇందులో దాదాపు రూ.119 కోట్లను 45 రోజుల్లోనే ఖర్చు చేశారన్న ఆరోపణలు ఉన్నాయి. అలాగే రాష్ట్రవ్యాప్తంగా వివిధ నిధుల్ని మళ్లించి మొత్తంగా రూ.400 కోట్ల మేర ఈ పథకం కోసం ఖర్చు చేసినట్లు టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు. నిన్న అసెంబ్లీలో ఇదే విషయాన్ని ఎమ్మెల్యేలు ప్రశ్నించగా.. క్రీడా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి దర్యాప్తు చేయిస్తామన్నారు. ఈ మేరకు ఆడుదాం ఆంధ్రాలో జరిగిన అవకతవకలపై ఏసీబీతో విచారణ చేయించేందుకు ప్రభుత్వం సిఫార్సు చేయబోతోంది.ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం అమల్లో అప్పటి క్రీడామంత్రి ఆర్కే రోజా కీలక పాత్ర పోషించినట్లు ప్రభుత్వం భావిస్తోంది. అందుకే ఆమెను ఫిక్స్ చేసేందుకు వీలుగా పావులు కదుపుతున్నారు. ఈ నిధుల విడుదల కోసం రోజా మంత్రిగా ఇచ్చిన ఆదేశాలు, క్షేత్రస్థాయిలో పెట్టిన వాస్తవ ఖర్చు, ఇలా ప్రతీ అంశంపై వివరాలను అధికారులు సేకరిస్తున్నట్లు తెలుస్తోంది. వీటి ఆధారంగా త్వరలోనే ఏసీబీ దర్యాప్తు చేసేలా ఆదేశాలు జారీ చేస్తారని సమాచారం. అదే ....జరిగితే రోజాకు ఇబ్బందులు తప్పవని భావిస్తున్నారు. అప్పట్లో ఈ కార్యక్రమం ప్రారంభానికి హాజరైన సీఎం జగన్ కోసం భారీగా ఖర్చుపెట్టారని, ముగింపుకు అంతకు మించి ఖర్చు చేసినా జగన్ రాలేదనే అంశాన్ని కూడా టీడీపీ నేతలు ప్రస్తావిస్తున్నారు.

## 2028 నాటికి అమరావతి పూర్తవుతుంది

### అసెంబ్లీలో మంత్రి నారాయణ ప్రకటన



అమరావతి: ఏపీ పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ రాజధాని అమరావతి నిర్మాణంపై నేడు అసెంబ్లీలో ప్రకటన చేశారు. బీజేపీ ఎమ్మెల్యే సుజనా చౌదరి అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు. అమరావతి నిర్మాణం 2028 నాటికి పూర్తవుతుందని తెలిపారు. రాజధాని నిర్మాణానికి రూ.64,721 కోట్ల ఖర్చవుతుందని వెల్లడించారు. నాడు ముఖ్యమంత్రి చంద్రబాబుపై నమ్మకంతో అమరావతి రైతులు భూములు ఇచ్చారని... రైతులు 58 రోజుల వ్యవధిలోనే 34 వేల ఎకరాలు ఇచ్చారని వివరించారు. రాజధాని ప్రాంతంలో అభివృద్ధి చేసిన ప్లాట్లను మూడేళ్లలో రైతులకు అప్పగిస్తామని మంత్రి నారాయణ చెప్పారు. టాప్-5 రాజధానుల్లో ఒకటిగా అమరావతి ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారని తెలిపారు. అమరావతిలో ప్రధాన రోడ్లను రెండేళ్లలో పూర్తి చేస్తామని, మూడేళ్లలో ఎల్పీఎస్ రోడ్లు పూర్తి చేస్తామని, మూడేళ్లలో అసెంబ్లీ, సెక్రటేరియట్, హైకోర్టు నిర్మాణాలు పూర్తవుతాయని, ఏడాదిన్నరలో అధికారుల భవనాలు పూర్తి చేస్తామని వివరించారు. గతంలో అమరావతిలో 131 సంస్థలకు 1,277 ఎకరాలు కేటాయించామని... కానీ గత ఐదేళ్లలోని పరిస్థితుల దృష్ట్యా వాటిలోని కొన్ని సంస్థలు వెనక్కి వెళ్లాయని మంత్రి నారాయణ చెప్పారు.

## డజను డిమాండ్లు పెట్టిన వైఎస్ షర్మిల



అమరావతి : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వం తీరును ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధినేత్రి వైఎస్ షర్మిల ఎండగట్టారు. ఘాటు విమర్శలు సంధించారు.అధికారంలో వచ్చిన వెంటనే అంగన్వాడీ కార్యకర్తలకు న్యాయం చేస్తామంటూ హామీలు ఇచ్చి.. చంద్రబాబు- పవన్ కల్యాణ్ ప్రభుత్వం ఇప్పుడు వారికి తీరని అన్యాయం చేస్తోందని వైఎస్ షర్మిల ధ్వజమెత్తారు. మాట తప్పి మోసం చేయడం అంటే ఇదే మరి.. అంటూ మండిపడ్డారు.%తమ గోడు వినిపించాలనుకుంటోన్న అంగన్వాడీలను ఎక్కడికక్కడ నిర్బంధించడం నిరంకుశత్వానికి నిదర్శనమని షర్మిల ఆరోపించారు. వారి గొంతు నొక్కి, ఆందోళలను అణిచివేయడం కూటమి ప్రభుత్వ నియంత చేష్టలకు పరాకాష్టగా అభివర్ణించారు. అంగన్వాడీల డిమాండ్లు పూర్తిగా న్యాయబద్ధమైనవని గుర్తు చేశారు.అంగన్వాడి కార్యకర్తలందరినీ వెంటనే చర్చించాలకు పిలవాలంటూ షర్మిల డిమాండ్ చేశారు. అంగన్వాడీలకు నెలకు గౌరవ వేతనం 26,000 ఇవ్వాలని, తక్షణం గ్రాట్యూటి చెల్లింపు హామీని అమలు చేయాలంటూ గళమెత్తారామె. మినీ అంగన్వాడీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా పరిగణించాలని అన్నారు.హెల్పర్ల పదోన్నతిపై నిర్దుష్టమైన మార్గదర్శకాలను ఇవ్వాలని, పెండింగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని షర్మిల డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో అంగన్వాడీలు మరణిస్తే వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగంతో పాటు మట్టి ఖర్చుల కింద 20,000 రూపాయలు ఇవ్వాలని అన్నారు. వీటితో పాటు ఇతర 12 డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించాల్సిన అవసరం ఉందని చెప్పారు.చంద్రబాబు వెంటనే జోక్యం చేసుకోవాలని, ప్రస్తుతం కొనసాగుతున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లోనే దీనిపై ఓ విస్పష్ట ప్రకటన చేయాలని వైఎస్ షర్మిల డిమాండ్ చేస్తున్నాం. ఎన్నికలకు ముందు ఒకలా.. ఎన్నికలు ముగిసిన తరువాత ఒకలా వ్యవహరిస్తూ అంగన్వాడీలను చంద్రబాబు-పవన్ కల్యాణ్ ప్రభుత్వం నిలువునా మోసం చేస్తోందంటూ విమర్శించారు.

## నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాదిలోనూ సీట్లు పెరుగుతాయి: రాజ్‌నాథ్ సింగ్



న్యూఢిల్లీ : నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందనే వాదనలో నిజం లేదని కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ అన్నారు. తమిళనాడు సహా ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళలో కూడా సీట్ల సంఖ్య పెరుగుతుందని ఆయన అన్నారు.పునర్విభజనతో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని తమిళనాడు, తెలంగాణ, కేరళ రాష్ట్రాల్లోని ప్రభుత్వాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. పార్లమెంటులో తమిళనాడుకు ప్రాతినిధ్యం తగ్గుతుందని స్టాలిన్ అంటున్నారు. ఈ నేపథ్యంలో రాజ్ నాథ్ సింగ్ స్పందించారు. నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ ప్రణాళికాబద్ధంగా కొనసాగుతుందని భావిస్తున్నానని కేంద్ర మంత్రి అన్నారు. అభ్యంతరాలు ఉంటే స్టాలిన్‌కు ఆ అంశాలను లేవనెత్తే స్వేచ్ఛ ఉందని ఆయన అన్నారు. సంబంధిత అధికారులు చర్చ జరుపుతారని, నిర్ణయం న్యాయంగా ఉంటుందని అన్నారు. శాసన సభ లేదా లోక్ సభ ఏదైనా నియోజకవర్గాల పునర్విభజన తర్వాత సీట్ల సంఖ్య పెరగడం సహజమే అన్నారు.

## పోసాని కృష్ణమురళికి కర్నూలు కోర్టు బెయిల్ మంజూరు



అమరావతి: ప్రముఖ సినీ నటుడు పోసాని కృష్ణమురళికి కర్నూలు కోర్టు బెయిల్ మంజూరు చేసింది. కర్నూలు మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు బెయిల్ మంజూరు చేసింది. పోసాని బెయిల్ పిటిషన్‌పై ఐదు రోజుల పాటు కోర్టులో వాదనలు జరిగాయి. రూ. 20 వేల పూచీకత్తు, ఇద్దరు జామీనుతో కోర్టు బెయిల్ ఇచ్చింది.భవానీపురం కేసులోనూ విజయవాడ కోర్టు పోసానికి బెయిల్ మంజూరు చేసింది. పోసాని రేపు జైలు నుండి విడుదలయ్యే అవకాశముంది. ఆయన ప్రస్తుతం కర్నూలు జైలులో ఉన్నారు. నిన్న నరసారావుపేట జిల్లా కోర్టు కూడా ఆయనకు బెయిల్ ఇచ్చింది.

## ఆడుకుందాం రండి...



అమరావతి: రండి... క్రీడా పోటీల్లో పాల్గొనండి అంటూ ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు ఎమ్మెల్యేలను ఆహ్వానించారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియాలో స్పందించారు. నిత్యం ప్రజాసేవలో తలమునకలయ్యే రాజకీయ నేతలకు ఒత్తిడి నుంచి ఉపశమనం కలిగించేందుకు క్రీడా, సాంస్కృతిక పోటీలు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. ఈ పోటీలు మార్చి 18 నుంచి 20వ తేదీ వరకు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమాలు ప్రజాప్రతినిధులకు రిలీఫ్ కలిగించడంలో ఎంతో సహాయపడతాయని, అందుకే ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొనాలని ఎమ్మెల్యేలందరినీ కోరానని అయ్యన్న పాత్రుడు వెల్లడించారు. క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాట్లపై మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఇతర మంత్రులు, ఎమ్మెల్యేలతో సమావేశం నిర్వహించానని తెలిపారు. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా బహుమతుల ప్రదానోత్సవం ఉంటుందని వివరించారు.

# యువతను నాశనం చేసి ఇప్పుడు నిరసనలా?

కాకినాడ (రాయల్ జర్నలిజం)మార్చి , 11 : వైసీపీ సాగించిన అరాచక పాలనకు రాష్ట్రంలోని యువత చరమగీతం పాడి జగన్ ప్రభుత్వానికి ప్రతిపక్ష హోదా పాత్ర లేకుండా చేశారని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల వెంకట అప్పారావు (నెహ్రూ) అన్నారు. జగన్ దుష్ట పాలనకు వ్యతిరేకంగా అన్ని వర్గాల ప్రజలు పనిచేసి ఎన్డిఏ కూటమి పార్టీల అభ్యర్థులకి అత్యధిక మెజార్టీలు ఇచ్చారని నెహ్రూ చెప్పారు. ఈనెల 12వ తేదీన జగన్ చేపట్టబోయే ఫీజు పోరుపై నిరసన చేసే హక్కు లేదన్నారు. మంగళవారం కాకినాడలోని జిల్లా టీడీపీ కార్యాలయంలో నెహ్రూ విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ ఎన్డీఏ ప్రభుత్వం చేయటం లేదని నిరసిస్తూ దానిపై జగన్ రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా 12వ తేదీన చేపట్టబోయే నిరసనపై ఆయన అభ్యంతర వ్యక్తం చేశారు. సీఎంగా పాలించిన ఐదేళ్లలో అరాచక పాలన సాగించాలని ఫీజు రీయింబర్స్మెంట్లు ఆయా విద్యా సంస్థలకు



4270 కోట్లు అప్పు ఉంచారని దానిని తమ ఎన్డీఏ ప్రభుత్వం అధికారులకు వచ్చిన తర్వాత 700 కోట్ల రూపాయలు విడుదల చేసి విద్యార్థుల సంక్షేమానికి పెద్ద పేట వేసిందన్నారు. అలాగే 16వేలకు పైగా డీఎస్సీ పోస్టులను విడుదల చేసామని చెప్పారు. ఆర్థికంగా రాష్ట్రం ఇబ్బందుల్లో ఉన్నా సంక్షేమాన్ని మాత్రం కొనసాగిస్తామని చెప్పారు. జగన్ హయాంలో యువతకు ఏం చేశారో చెప్పాలని ధర్నా పిలుపునిస్తే గృహనిర్బంధాలు చేయడంతో పాటు జైల్లో పెట్టేవారన్నారు. ప్రతిపక్ష పాత్ర ఇస్తేనే అసెంబ్లీకి వస్తాననడం సరికాదని గతంలో అసెంబ్లీలో బోడేపూడి వెంకటేశ్వరరావు, చంద్ర రాజేశ్వరరావు, పి జనార్ధన్ రెడ్డి వాళ్లు సమస్యలపై అసెంబ్లీలో లేవనెత్తిన సంఘటనలు ఉన్నాయని గుర్తు చేశారు. దుష్ట పాలనకు సమాధి కట్టిన జగన్ మారకపోవడం అవివేకతనానికి నిదర్శనం అని చెప్పారు. 2014 ఎన్నికల్లో టీడీపీ ప్రభుత్వం 16లక్షల మందికి విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ ఇస్తే 2019లోని వైసీపీ ప్రభుత్వంలో కేవలం 9 లక్షల మందికి ఫీజు రీఎంబర్స్ ఇచ్చారని నెహ్రూ చెప్పారు. ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని చెప్పిన జగన్ ఒక్క జాబ్ కేలండర్ కూడా విడుదల చేయకుండా యువజన మోసం చేశారన్నారు. అన్ని సంక్షేమ పథకాలు టీడీపీ కూటమి ప్రభుత్వ హయాంలో అమలు చేస్తామని నెహ్రూ చెప్పారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు ఎండీ జహీరుద్దీన్ జిలానీ, చప్పిడి వెంకటేశ్వరరావు, ఉండవల్లి వీర్రాజు, నురుకుర్తి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ఈ క్రాప్ వివరాలు వెల్లడి



రాయల్ జర్నలిజం (కాకుమాను)

మండల పరిధి వల్లూరు, లింగంగుంటపాలెం గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగినది . ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి కె కిరణ్ మై మాట్లాడుతూ ఈ రబీ సీజన్లో రైతులు వేసిన పంటలు వివరాలను ఆయా ఆర్ఎస్కె లందు ఈ క్రాపు బుకింగ్ చేయించుకున్న వివరాలు అన్ని రైతు సేవా కేంద్రాల యందు సామాజిక తనిఖీ నిమిత్తం ప్రదర్శనకు ఉంచడం జరిగింది . అదేవిధంగా క్రాపు బుకింగ్ చేసినప్పుడు పంట వివరాలు కానీ ఆధార్ కార్డు వివరాలు గానీ ఫోన్ నెంబర్ గాని తప్పులు ఏమైనా పడినచో వాటిని మూడు రోజులు లోపు ఆయా గ్రామ రైతు సేవా కేంద్రాల యందు సరి చేయించుకోవాల్సిందిగా కోరారు. అంతేకాకుండా మన ప్రభుత్వం వారు పొలం గల ప్రతి ఒక్క రైతుకి ఒక యూనిక్ కోడ్ ను జారీ చేపిస్తుందని దానివల్ల ప్రభుత్వం వారు రిలీజ్ చేసే ఫార్మర్ రిలేటెడ్, పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ,పథకాలన్నీ కూడా అర్హత సాధించాలంటే ప్రభుత్వం వారు జారీ చేసే యూనికె కోడ్ ను పొందుతారని ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తెలియజేశారు ఈ కార్యక్రమానికి ఆయా గ్రామ వి ఏ ఏ లు హేమంత్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# కిక్ బాక్సింగ్ క్రీడాకారినికి "సత్యం వాసంశెట్టి ఫౌండేషన్" ఆర్థిక సహాయం



రామచంద్రపురం (రాయల్ జర్నలిజం)మార్చి , 11 : క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు నిర్మించుకోవచ్చని, విద్యతోపాటు క్రీడలకు కూటమి ప్రభుత్వం సమ ప్రాధాన్యత ఇస్తున్నదని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్,రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం అన్నారు. రామచంద్రపురం నుంచి అంతర్జాతీయ కిక్ బాక్సింగ్ పోటీలకు ఎంపికైన పేద కుటుంబానికి చెందిన వడ్డాది నళినికు "సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ద్వారా కిక్ బాక్సింగ్ పోటీలకు సంబంధించిన ఫీజులో 20 శాతం నిధులును ఆర్థిక సహాయంగా సత్యం అందించారు. అంతర్జాతీయ కిక్ బాక్సింగ్ పోటీలకు సన్నద్ధమవుతున్న నళిని రామచంద్రపురంతో పాటు,రాష్ట్రానికి, దేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని ఆశీస్సులు అందజేశారు. విద్యార్థులకు ఒత్తిడి లేని విద్య అందించడంతోపాటు, క్రీడలకు సమయం కేటాయించాలని తద్వారా శారీరక దృఢత్వం,మానసిక ఒత్తిడిను దూరం చేయవచ్చని ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం అన్నారు.

# అసంఘటిత రంగ కార్మికులు ఈ శ్రమ కార్డు ప్రయోజనాలు పొందాలి : మల్లాడి



కాకినాడ (రాయల్ జర్నలిజం)మార్చి , 11 : అసంఘటిత రంగంలో పనిచేస్తున్న చేతి వృత్తులవారు, ఆటో, టాక్సీ, లారీ డ్రైవర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, టైలర్లు, ఇళ్ల వద్ద పనిచేసే మహిళలు, డెలివరీ బాయ్స్, గుర్తింపు లేని కార్మికులు అందరూ కూడా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ - శ్రమ పోర్టల్ లో రిజిస్ట్రేషన్ చేసుకుని పథకం ప్రయోజనాలు పొందాలని కాకినాడ జనసేన నాయకులు, మల్లాడి రామారావు మెమోరియల్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ డా. మల్లాడి రాజేంద్ర ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కాకినాడ జిల్లా కార్మిక శాఖ కార్యాలయం వద్ద ఆ శాఖ అధికారులతో ఈ శ్రమ పథకం ప్రచార పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకం అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు గొప్ప వరం లాంటిదని, గుర్తింపు లేని పనులకు నమోదు ప్రక్రియ ద్వారా ప్రభుత్వం గుర్తింపు కార్డు ఇస్తుందని, ఇది దేశంలో ఎక్కడైనా చెల్లుతుందన్నారు. అంతే కాకుండా ఈ పథకంలో 2 లక్షలు ప్రమాద భీమా సౌకర్యం కూడా ఉందన్నారు. ఈ శ్రమ కార్డు నమోదు విషయంలో సూచనల కోసం మల్లాడి ట్రస్ట్ ను సంప్రదించవచ్చని తెలిపారు. మన ప్రధాని మోదీ, రాష్ట్ర సిఎం, డిప్యూటీ సిఎం ఆద్వర్యంలో కార్మికుల సంక్షేమానికి గొప్ప సంకల్పంతో కృషి చేస్తున్నారని ఈ అవకాశాన్ని కార్మికులు, కర్షకులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్మిక కమిషనర్ ఎన్.బుల్లి రాణి, సీనియర్ అసిస్టెంట్ ప్రసన్న, జూనియర్ అసిస్టెంట్లు రావు, వంశీకృష్ణ, మూర్తి, అటెండర్లు శ్రీను, కుమార్, లత, తలుపులమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడేవారిపై డ్రోన్ల సాయంతో ఆటకట్టించిన బాపట్ల జిల్లా పోలీస్

## జిల్లాలోని నిర్మానుష్యమైన ప్రదేశాలలో డ్రోన్ లతో నిఘా అసాంఘిక కార్యలాపాలకు పాల్పడితే ఉపేక్షించబోము



రాయల్ జర్నలిజం(బాపట్ల) మార్చి 11 : బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ అధికారులు అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలను కట్టడి చెయ్యడానికి నిర్మానుష్యమైన ప్రదేశాలలో నిఘా ఉంచడం కోసం డ్రోన్ లను వినియోగిస్తున్నారు. డ్రోన్ ల సహాయంతో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడేవారిని గుర్తించి అదుపులోకి తీసుకోవడం జరుగుతుంది. బాపట్ల జిల్లా చుండూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని యడ్లపల్లి గ్రామంలోని మారుమూల ప్రదేశంలో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో చుండూరు ఎస్సై రహిమాన్ వారి సిబ్బంది ఆ ప్రదేశానికి చేరుకున్నారు. మారుమూల ప్రాంతం అవడంతో పేకాట ఆడుతున్న ప్రదేశాన్ని గుర్తించడం కష్టతరంగా మారడంతో ఆ ప్రాంతంలో డ్రోన్ ను ఎగురవేసి దట్టమైన చెట్ల మధ్య పేకాట ఆడుతున్న వారిని గుర్తించి 10 మందిని అదుపులోకి తీసుకోవడం జరిగింది. జిల్లాలో అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలను కట్టడి చేసేందుకు నిర్మానుష్య ప్రదేశాలలో నిఘా కోసం డ్రోన్ లను వినియోగిస్తున్నామని, ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించబోమని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

# జాతీయ ముక్కు శుభ్రత" దినోత్సవం



కాకినాడ (రాయల్ జర్నలిజం)మార్చి , 11 : స్థానిక దంటు వారి వీధి లో ఉన్న శ్రీబాల చెవి ముక్కు గొంతు ఆసుపత్రి లో కాకినాడ ఐడిఎ సభ్యుల ఆధ్వర్యాన జాతీయ ముక్కు శుభ్రత దినోత్సవం సంధర్భంగా డా కనుమూరి బాలకిరణ్ చే ప్రజలకు వైద్య పరీక్షలు మరియు అవగాహన సదస్సు నిర్వహించారు. కాకినాడ ఐడిఎ కార్యదర్శి డా అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ" మార్చి 11న జాతీయ ముక్కు శుభ్రపరిచే దినోత్సవం జరుపుకుంటామని, ఈ అంతగా తెలియని ముఖ్యమైన రోజు మన ముక్కు ఆరోగ్యం పై ఎక్కువ శ్రద్ధ వహించమని ప్రోత్సహిస్తుందని, ఈ పద్ధతి ద్వారా అద్భుతమైన ప్రయోజనాలను కలిగి ఉన్నప్పటికీ తరచుగా విస్మరించబడుతుందనిముక్కును శుభ్రంగా చేసుకోవడం వల్ల ముక్కు నుండి శ్లేష్మం తొలగిపోయి మంచి శ్వాస ఆరోగ్యం కలుగుతుదని అన్నారు. డా కనుమూరి బాలకిరణ్ మాట్లాడుతూ"ముక్కు పరిశుభ్రత అనేది మొత్తం ఆరోగ్యంలో కీలకమైన అంశం అని, దీనిని తరచుగా నిర్లక్ష్యం చేస్తుంటారని, కాలుష్య కారకాలు, అలెర్జీ కారకాలు మరియు బ్యాక్టీరియాను ఫిల్టర్ చేయడంలో మన ముక్కు కీలక పాత్ర పోషిస్తుందని, కానీ ముక్కు ఆరోగ్యంగా పనిచేయడానికి రోజూ గోరు వెచ్చని నీటితో ముక్కు శుభ్రం చేసుకోవాలని అన్నారు.ముక్కు ఆరోగ్యానికి హైడ్రేటెడ్ గా ఉండటం చాలా అవసరం అని తగినంత నీరు త్రాగటం వలన ముక్కు రంధ్రాలు తేమగా ఉంటాయని, పొడిబారడం మరియు చికాకును నివారిస్తాయని,. ముక్కు యొక్క సరైన పనితీరు కొరకు రోజుకు కనీసం ఎనిమిది గ్లాసుల నీరు త్రాగాలని లక్ష్యంగా పెట్టుకోవడం మంచిదనితెలిపారు.సిగరెట్ పొగ, బలమైన పరిమళ ద్రవ్యాలు మరియు రసాయనాలు వంటి చికాకు కలిగించే వాటికి గురికావడాన్ని తగ్గించాలని, ఎందుకంటే అవి నాసికా మార్గాలను మంటకు గురి చేస్తాయని,దుమ్ము, బూజు మరియు నాసికా మార్గాలను చికాకు పెట్టే ఇతర అలెర్జీ కారకాలకు గురికావడాన్ని తగ్గించడానికి పరిశుభ్రమైన వాతావరణం లో జీవించాలని అన్నారు. .ముక్కు ఇన్ఫెక్షన్లకు కారణమయ్యే వైరస్‌లు మరియు బ్యాక్టీరియా వ్యాప్తిని నివారించడానికి సరైన చేతుల పరిశుభ్రతను పాటించడం చాలా అవసరం అని తెలిపారు.ఈ కార్యక్రమం లో కాకినాడ ఐడిఎ సభ్యులు డా శ్రీవల్లి ,డా సిరాజ్, డా పద్మావతి ,డా చైతన్య,ప్రజలు పాల్గొన్నారు.

# ఆటో కార్మికుల కోసం ఆటోవాలా యాప్ ప్రారంభం

## యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు తాటిపాక మధు



రాజమండ్రి (రాయల్ జర్నలిజం)మార్చి , 11 : నిత్యం రోడ్ మీద ప్రయాణించే ఆటో డ్రైవర్లకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉండేందుకు ట్రాఫిక్ ఆర్టీఓ వారి తో సమస్య వచ్చిన డ్రైవర్ తన మొబైల్ లో ఆటో వాలా యాప్ కు వెళ్లి ప్రెస్ చేస్తే వెంటనే ఏఐటీయూసీ, ఆటో యూనియన్ వారు ప్రత్యక్షం అవుతారని ఆన్లైన్ ఆటో యూనియన్ డ్రైవర్స్ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు తాటిపాక మధు తెలిపారు మంగళవారం ఉదయం స్థానిక అంబల్లా సూర్యారావు భవన్ లో ఆటో యూనియన్ సమావేశము యూనియన్ అధ్యక్షులు రామచంద్రరావు అధ్యక్షతన జరిగింది. ముఖ్య ఆధితిగా పాల్గొన్న మధు ఆటో యాప్ ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ ఆటో అండ్ మోటార్ కార్మికులకు చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఈ నెలలో జరుగుతున్న శాసనసభ సమావేశాల్లో అమలచేయాలని కోరారు జీవో నెంబర్ 21 31 రద్దు చేయాలి వాహన మిత్ర 15 వేల రూపాయలు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన జి ఆర్ ఎస్ 124( %వ%) నోటిఫికేషన్ 8 94 నోటిఫికేషన్ డ్రైవర్లకు ఉపాధి లేకుండా చేసే 2023 నూతన మోటారు యాక్ట్ చట్టం 106(1)(2) ను రద్దు చేయాలని టాటా మ్యాజిక్ వ్యానులు కార్లు జీపులపై భారీగా పెంచిన రోడ్ టాక్స్ థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ గ్రీన్ టాక్స్ లేబర్ టాక్స్ టోల్గేట్ ఫీజులను 30 శాతానికి తగ్గించి డ్రైవర్ల పిల్లలకు విద్యా కానుక వెంటనే ఇవ్వాలి. ఆటో డ్రైవర్స్ అండ్ మోటార్ కార్మికులకు పీఎఫ్ ఈఎస్ఐ పెన్షన్ తో కూడిన సంక్షేమ బోర్డు చేయాలని డిమాండ్ చేశారు

# మహిళా లోకానికి దిక్సూచి సావిత్రిబాయి పూలే

## సిద్దు పీ డీ ఎస్ యు ఏ.పీ రాష్ట్ర సహాయ కార్యదర్శి



కాకినాడ (రాయల్ జర్నలిజం)మార్చి , 11 : కాకినాడ స్థానికజగన్నాథపురం బీసీ బాలికల హైస్కూల్ హాస్టల్ లో సాంఘిక సంఘసంస్కర్త, అట్టడుగు వర్గాల ఆశాజ్యోతి, చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 128వ వర్ధంతి పీ.డీ.ఎస్.యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే చిత్రపటానికి బీసీ హాస్టల్ వార్డెన్ మేడం ఉషా రాణి, పి.డి .ఎస్ .యు రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. సిద్ధూ పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ భారతదేశ సాంఘిక సంఘసంస్కర్త, మొదట ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 1831 జనవరి 3న మహారాష్ట్ర జన్మించిందని అన్నారు. ఆధునిక విద్య తోనే స్త్రీ విముక్తి సాధ్యమని నమ్మి అనేక పోరాటాలు నిర్వహించి, నేడు మహిళలు అన్ని రంగాల్లో రాణించడానికి చదువుల తల్లి సావిత్రిబాయి పూలే కృషి కారణమని అన్నారు. మహిళలకు విద్య కోసం, కుల నిర్మూలన కోసం తన జీవితాంతం కృషి చేసిందని. ఆమె 1897 మార్చి 10న మరణించారని అన్నారు. సావిత్రిబాయి బాటలో విద్యా ర్థులు పయనించాలని అన్నారు. విద్యార్థులు, మహి ళలపై అత్యాచారాలు, మానభంగాలు అరికట్టాలని, విద్యార్థులకు రక్షణ కల్పించాలని అన్నారు. విద్యార్థులు బాగా చదువుకోవాలని, సామాజిక స్పృహ కలిగి ఉండాలని, పదవ తరగతి విద్యార్థులకు మార్చి 17 నుండి ఎగ్జామ్స్ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మల్లాడి సంధ్య, కాలాడి విజయ, మల్లాడి ఆదిలక్ష్మి, రాయ గోవిందమ్మ, వై.దీవెన తదితరులు పాల్గొన్నారు ఏ .పీ పీ డి ఎస్ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.సిద్దు

# ఎస్ బి ఐ మెయిన్ బ్రాంచ్ వద్ద బ్యాంకు ఉద్యోగులు నిరసన




**ఏలూరు:** (రాయల్ జర్నలిజం)మార్చి , 11
2025 మార్చి 24, 25 తేదీలలో దేశవ్యాప్తంగా బ్యాంకు ఉద్యోగులు యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ పిలుపుమేరకు సమ్మె చేస్తున్నట్లు ఏలూరు జిల్లా బ్యాంక్ ఉద్యోగుల సమన్వయ సంఘం అధ్యక్షులు డి శ్రీనివాస్ మోహన్ తెలిపారు. మార్చి 24 25 తేదీలలో జరుగుసమ్మెలో భాగంగా మంగళవారం సాయంత్రం స్థానిక ఎస్ బి ఐ మెయిన్ బ్రాంచ్ వద్ద బ్యాంకు ఉద్యోగులు యు ఎఫ్ బి యు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మోహన్ మాట్లాడుతూ బ్యాంకులలో ఖాళీగా ఉన్న పోస్టులను తక్షణమే నియమించాలని, వారానికి ఐదు రోజులు పని దినాలు కల్పించాలని, తాత్కాలిక ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, అవుట్సోర్సింగ్ వ్యవస్థను రద్దు చేయాలని, ఐబీఏ తో చేసుకున్న ఒప్పందం ప్రకారం మిగిలిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు వలే గ్రాట్యూటీ 25 లక్షలకు పెంచి ఇన్కమ్ టాక్స్ రాయితీ ఇవ్వాలని, బ్యాంక్ ఉద్యోగులపై జరుగుతున్న దాడుల నుంచి రక్షణ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ బి ఈ ఏ నాయకులు ఎన్ లక్ష్మణరావు, ఏ ఐ బి ఓ సి నాయకులు శ్రీనివాస్, ఎన్ సి బీ ఇ నాయకులు రత్న విమల్, రిటైర్డ్ బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు కే జే సత్యనారాయణ, వంకినేని కిషోర్ కుమార్ తదితరులు పాల్గొని మాట్లాడారు. ఏలూరు నగరంలోని వివిధ బ్యాంకుల నుంచి అధిక సంఖ్యలో ఉద్యోగులు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. మహిళా ఉద్యోగులు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అసంపూర్తిగా ఉన్న గృహ నిర్మాణాల కోసం అదనపు ఆర్థిక సహాయం..

## ఎస్సీలు, బీసీలకు రూ.50 వేలు ,ఎస్టీలకు రూ.75 వేలు, పివిటిజి లకు లక్ష రూపాయలు..
## ఏప్రిల్ 2025 లోగా ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసుకున్న వారికి అదనపు ఆర్థిక లబ్ధి..
## జిల్లాలో 49,436 వేల మందికి చేకూరనున్న లబ్ధి : జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి



**ఏలూరు:** (రాయల్ జర్నలిజం)మార్చి , 11 స్వర్ణ ఆంధ్ర 2047 విజన్ సాకారంలో భాగంగా 2029 నాటికి అందరికీ ఇల్లు ఏర్పరచాలనే ధృఢ నిశ్చయంతో అసంపూర్తి ఇళ్ల నిర్మాణాల పూర్తికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తెలిపారు. ఇందులో భాగంగా పీఎంఏవై 1.0 లో ఇల్లు మంజూరై. ఇంకనూ వివిధ దశలలో నిర్మాణంలో ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీలకు యూనిట్ విలువకు అదనంగా ఆర్థిక సహాయం అందించాలని ప్రభుత్వం సంకల్పిం చిందన్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వ ఉత్తర్వులు జివో నెం.9 తేది 10.03.2025 విడుదల చేయడ మైనదన్నారు. జిల్లాలో దాదాపు 49,436 వేల మంది బీసీ, ఎస్సీ, ఎస్టీల గృహాలు వివిధ దశలలో నిర్మాణాలు అసంపూ ర్తిగా ఉన్నాయన్నారు. బి.సి. లు 27,150, ఎస్సీలు 18,452, ఎస్టీలు 3,293, పివిటిజిలు (ఆదివాసి గిరిజనులు) 541 మంది, లబ్దిదారులు ఉన్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. గృహనిర్మా ణం పూర్తికి యూనిట్ విలువ రూ.1.80 లక్షలకు అదనంగా ఎస్సీలు, బీసీలు అందరికీ రూ.50 వేలు, ఎస్టీలకు రూ.75 వేలు, పివిటిజి(ఆదివాసి గిరిజనులకు) లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అదనంగా అందిస్తుందని తెలిపారు. అయితే వీటి నిర్మాణాలను ఏప్రిల్ 2025 లోగా నిర్మాణాలు పూర్తి చేసుకోవాలన్నారు. నిర్మాణం పూర్తి చేసుకొనే దశల వారీగా అదనపు మొత్తాన్ని లబ్ధిదారుల ఖాతాకు నేరుగా జమ చేస్తారన్నారు. ఈ మేరకు లబ్ధిదారులు ఇల్లు పూర్తి చేసుకోవడానికి తక్షణమే అవసరమైన చర్యలు తీసుకోవాలని హౌసింగ్ పీడీ జి.సత్యనారాయణను కలెక్టర్ ఆదేశించారు. అలాగే గృహ నిర్మాణ సిబ్బంది, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వార్డు ఎమెనిటిస్, ఎంపిడివోలు, మున్సిపల్ కమీషనర్లు ఈ విషయాన్ని విస్తృతంగా ప్రచారం చేసి లబ్దిదారులు త్వరితగతిన ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకునేలా సమన్వయంతో కృషి చేయాలన్నారు. ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకోవడంలో నిధుల మంజూరు కొరకు మధ్యవర్తులు, ఇతరుల మోసపూరిత మాటలు నమ్మరాదని, ఏమైన సమస్యలు ఉన్న యెడల సంబంధిత మండల గృహ నిర్మాణ కార్యాలయం, ఎంపిడివో, మున్సిపల్ కమీషనర్లను సంప్రధించాలన్నారు. కావున లబ్దిదారులు అందరు ప్రభుత్వం అందిస్తున్న ఈ అదనపు ఆర్థిక లబ్ది సదవకాశాన్ని వినియోగించుకొని తమ సొంత ఇంటి కల సాకారం చేసుకోవాలని కలెక్టర్ కె.వెట్రిసెల్వి విజ్ఞప్తి చేశారు.

# కేంద్ర హోం మంత్రి అమిత్ షాను కలిసిన ఎంపీ మహేష్ కుమార్

**ఏలూరు:** (రాయల్ జర్నలిజం)మార్చి , 11
కేంద్ర హోం మంత్రి అమిత్ షాను ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిశారు. పార్లమెంట్ సమావేశాల సందర్భంగా లోక్ సభ నుంచి మంగళవారం బయటకి వస్తున్న సమయంలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాను ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కలిశారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తన నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలను ఎంపీ మహేష్ కుమార్ కేంద్ర హోం మంత్రికి వివరించారు. ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని కేంద్ర హోంమంత్రి అమిత్ షా .. ఎంపీ మహేష్ కుమార్ కు హామీ ఇచ్చారు.

# పి - 4 సర్వేలో పాల్గొనండి..

## తగిన సమాచారం అందించి సహకరించాలి: జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి విజ్ఞప్తి

రాజమహేంద్రవరం(రాయల్ జర్నలిజం)మార్చి , 11 తూర్పు గోదావరి జిల్లాలో పి 4 సర్వే పబ్లిక్ , ప్రవేటు, పీపుల్స్ పార్టీసిపేషన్ సర్వే నిర్వహిస్తున్నట్లు, ఇప్పటి వరకు పబ్లిక్ ప్రవేటు భాగస్వామ్యం తో కలిసి పనిచెయ్యడం జరుగుతోందని కలెక్టర్ పి ప్రశాంతి మంగళవారం ఒక విడియో సందేశంలో పేర్కొన్నారు. ఇందులో ప్రజలని కూడా భాగస్వామ్యం చేసుకోవాలని, ఈ క్రమంలోనే జిల్లాలోని పేదల్లో పేదలని గుర్తించడం, వారి తలసరి ఆదాయం పెంచే ప్రయత్నం లో వారి ఆర్థిక పరిస్థితి తెలుసుకుని, వారు ఏ పనిచేస్తే ఆదాయం వస్తుందని అనే అంశాలని ప్రత్యక్షంగా తెలుసుకోవడం కోసం ఈ సర్వే చేపట్టడం జరుగుతోందని తెలిపారు. ఇందు నిమిత్తం ఆగ్రామంలో ఎవరైతే ఆర్థికంగా ఉన్నత స్థాయిలో ఉన్నారో గుర్తించి, వారి యొక్క సహకారం తీసుకోవడం అనేది ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. ఇందు కోసం సచివాలయం సిబ్బంది అందరినీ సర్వే లో పాల్గొనడం, వివరాలు తెలుసుకోవడం జరుగుతోందని, ప్రజలందరు ఈ సర్వే లో పాల్గొని తగిన సమాచారం అందించాలని కోరారు. మీ తోటి వారి అభివృద్ది కోసం ఆసక్తి కలిగి ఉన్నారో వారు సర్వే చేసే సిబ్బందికి తగిన సహకారం అందించి , మీ అంగీకారం తెలియ చెయడం జరగాలన్నారు. ఈ కార్యక్రమంలో పేదల్లో పేద లని గుర్తించి వారికి మరింత మెరుగైన జీవన భృతి కల్పించడం ,అదే విధంగా వారి కుటుంబాల ఆరోగ్య, విద్యా ప్రమాణాలు పెంచడం ధ్యేయం , ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. ఈ సర్వే చేసే క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకి పి జి ఆర్ ఎస్ ద్వారా వారి సమస్యలు పరిష్కారం కోసం ఇస్తున్న అర్జీల యెక్క పరిష్కార స్థాయి, ప్రజల సంతృప్తి స్థాయి తెలుసుకోవడం కూడా సమాంతరంగా నిర్వహించనున్నట్లు కలెక్టర్ పి ప్రశాంతి తెలియ చేసారు. ప్రతి సోమవారం కలెక్టరేట్ లో, డివిజన్ మండల స్థాయి లో, ఆన్లైన్ పోర్టల్, సిఎం గ్రివియన్స్ ద్వారా ప్రజల నుంచి అర్జీలను స్వీకరించడం జరుగుతున్నట్లు తెలిపారు. ఆయా అర్జీలను పరిష్కరించడం జరుగుతోందని, అయితే ప్రజల నుంచి ప్రత్యక్షంగా వారి సంతృప్తి స్థాయి తెలుసుకునే ప్రయత్నం జరుగుతున్నట్లు పేర్కొన్నారు. అధికారులు అర్జీలను పరిష్కారం చేశారా లేదా వారితో ఏ విధంగా ప్రవర్తించారు తదితర అంశాల గురించి సర్వే సందర్భంలో వివరాలు తెలుసుకోవడం జరుగుతుందని, వాటికీ కూడా తగిన రీతిలో స్పందించి మీ విలువైన అభిప్రాయాలను వ్యక్తం చెయ్యాలని కలక్టర్ ప్రశాంతి విజ్ఞప్తి చేశారు. కావున జిల్లా ప్రజలందరు సర్వే సిబ్బంది కి పి 4 సర్వే వివరాలు, పిజిఆర్ఎస్ సర్వే వివరాలు తెలియ చేయండి మరింత మెరుగైన పరిపాలన



అందించే ప్రయత్నం లో భాగస్వామ్యం కావాలని ఆకాంక్షించారు.జిల్లాలో 133548 గృహాలని 502 గ్రామ వార్డు సచివాలయాల పరిధిలో ఉన్న 3408 సచివాలయ సిబ్బంది ఈ సర్వే లో పాల్గొనడం జరుగుతున్నట్లు తెలిపారు. మార్చి 18 వరకూ సర్వే ప్రక్రియ చేపట్టనున్నట్లు, సర్వే సిబ్బందికి తగిన సహకారం అందించి జిల్లా ప్రగతి పథంలో భాగస్వామ్యం కావాలని కోరారు.

# పదకొండవ రోజు జాతర ఉత్సవములు



ఏలూరు (రాయల్ జర్నలిజం)మార్చి , 11 జిల్లా, కైకలూరు మండలం, కొల్లేటికోట గ్రామం లో వేంచేసియున్న శ్రీ పెద్దింటి అమ్మవారి దేవస్థానంలో ఈరోజు జాతర ఉత్సవములు పదకొండవ రోజు అయిన ది.11-03-2025 తేదీన మంగళవారం ఉదయం 5 గం. ల నుండి 6.25 ని" వరకు శ్రీ చక్రార్చన త్రిశూల స్నానం, ప్రదమ పూజ, అష్టాదశ (18) కళాశార్చన, శ్రీ పెద్దింటి అమ్మవారికి, శ్రీ జలదుర్గ అమ్మవారికి నూతన వస్త్రాలంకరణ మరియు పుష్పాలంకరణ, ధూపసేవ, బాలభోగం, నీరాజన మంత్ర పుష్పము అనంతరం ఉచిత ప్రసాద వితరణ జరిగినవి. సాయంత్రం అమ్మవారికి 5:30 ని" 6:30 ని" వరకు అష్టోత్తర నామ మల్లి పుష్పములతో పూజ, పాత్రసాధన, పంచహారతులు, నైవేద్యం, నీరాజన మంత్ర పుష్పములు జరుగును. ఈ రోజు అమ్మవార్లకు వస్త్రాలంకరణ, పుష్పాలంకరణ, ఉచిత ప్రసాదం వితరణ చేసినవారు వారు దొడ్డిపట్ల వాస్తవ్యులు గొట్టుముక్కల శివ రామరాజు, శ్రీమతి శాంతి ప్రియా, భుజబలపట్నం వాస్తవ్యులు ముదునూరి కొండరాజు, శ్రీమతి వెంకట లక్ష్మి వారికి ఆలయ అర్చకులు ప్రత్యేక దర్శనం ఏర్పాటు కల్పించి శేష వస్త్రములతో సత్కరించి ఆశీర్వచనం తదుపరి తీర్ధ ప్రసాదములు అందజేసినారు. ఈరోజు రాత్రి గం.6:00 లకు అంకసాయి శ్రీనివాస నాట్యమండలి, కలిదిండి వారిచే బాల నాగమ్మ పౌరాణిక నాటక ప్రదర్శన జరుగును అని పత్రిక ప్రకటనలో ఆలయ కార్యనిర్వాహణాధికారి కూచిపూడి శ్రీనివాసు తెలియచేసినారు.

# ఏపీ జె యూ రాష్ట్ర కార్యవర్గ సమావేశం



విజయవాడ (రాయల్ జర్నలిజం)మార్చి , 11 ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల యూనియన్ (ఏ పి జె యు) రాష్ట్ర కార్యవర్గ సమావే శం మంగళవారం విజయవాడ గాంధీ నగర్ లోని ఏపీజేయు రాష్ట్ర కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గం అజెండాలోని అన్ని విషయాలపై ఏకభిప్రాయానికి వచ్చి అన్ని ప్రతిపాదనలను ఆమోదించింది. ఈ మేరకు కార్యవర్గ సమావేశంలో ఏపీజేయు కు జాతీయస్థాయిలో అఫ్లియేషన్ ఇచ్చిన ఆలిండియా స్మాల్ %జ% మీడియం న్యూస్ పేపర్స్ ఫెడరేష న్ 50 వసంతాలు జరుపుకుంటున్న సందర్భంగా జాతీయ సమావే శం ఆంధ్ర ప్రదేశ్ లో జరుపుటకు నిర్ణయించారు. రాష్ట్ర కార్యవర్గం లో కూడా కొన్ని మార్పులు చేసేందుకు సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించినది. ఆంధ్రప్రదేశ్లో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై సంబంధిత అధికారుల దృష్టికి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించింది. జిల్లాలలో నూతన కమిటీలను వే యడంతో పాటు జిల్లాలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల మీద కూడా ప్రణాళిక బద్ధంగా పోరాడాలని నిర్ణయించింది. ఈ సమావేశంలో ఏపీజేయు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాకుమాను వెంకట వేణు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాదంశెట్టి శేఖర్ బాబు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు టి.విష్ణువర్ధన్ గౌడ్, రాష్ట్ర నాయకులు భగవాన్, ఎస్ సుబ్బచారి,కె .శాస్త్రి, పి. రామకృష్ణ, వై. శ్రీనివాస చౌదరి పాల్గొన్నారు.

# లేబర్ కోర్టును ఆశ్రయించిన ఈదులమూడి



భీమవరం (రాయల్ జర్నలిజం))మార్చి , 11 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మున్సిపల్ ఇంజనీరింగ్ అండ్ శానిటేషన్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఈదులమూడి మధుబాబు ఆధ్వర్యంలో నగరపాలక సంస్థకు చెందిన గాంధీ పార్క్ లో వర్కౌట్ సోర్సింగ్ పద్ధతి పై విధులు నిర్వహించిన 13 మంది సెక్యూరిటీ గార్డ్ అరండల్ పేట లోని కార్మిక శాఖ కార్యాలయంలో అసిస్టెంట్ లేబర్ కమిషనర్ షేక్ సుభాని గారిని కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మధుబాబు మాట్లాడుతూ గాంధీ పార్క్ లో 2023 డిసెంబర్ నుండి నగరపాలక సంస్థ వారు సేవా సుప్రీం అనే ఏజెన్సీ ద్వారా వర్క్ ఔట్సోర్సింగ్ పద్ధతి పై 13 మంది సెక్యూరిటీ గార్డ్ గా విధులు నిర్వహించుటకు నియమించుకోవటం జరిగిందని అయితే నగరపాలక సంస్థ వారు ఒక్కొక్క సెక్యూరిటీ గార్డ్ కు నెలకు 14 వేల 3 37 రూపాయలు నెలకు వేతనంగా నిర్ణయించడం తోపాటు అందులోనే పిఎఫ్, ఈఎస్ఐ మరియు యూనిఫారం సదుపాయాలు కల్పించవలసినదిగా ఆ ఏజెన్సీ వారికి షరతులతో ఆ పనిని అప్పగించడం జరిగిందని అయితే ఏజెన్సీ వారు ఈ 13 మంది సెక్యూరిటీ గార్లకు అరకొరగా జీతాలు ఇస్తూ ఇప్పటివరకు పిఎఫ్, ఈఎస్ఐ సదుపాయాలు కల్పించకుండా వారి శ్రమను దోచుకున్నారని ఫిర్యాదు చేశారు. అంతే కాకుండా ఇవన్నీ ఆ ఏజెన్సీ వారు సక్రమంగా అమలు చేస్తున్నారా లేదా అనే విషయాన్ని సంబంధిత అధికారులు పర్యవేక్షించాల్సిన అవసరం ఉన్నప్పటికీ చూసి చూడనట్టుగా ఏజెన్సీకి మేలుగలిగే విధంగా వ్యవహరించడం జరిగిందని, ఈ ఫిర్యాదు విషయంలో సదరు ఏజెన్సీ వారికి, నగరపాలక సంస్థ అధికారులకు నోటీసులు జారీ చేసి వారిని కార్మిక శాఖ కార్యాలయమునకు పిలిపించి విచారణ చేసి మా యూనియన్ సభ్యులను ఈ 13 మంది సెక్యూరిటీ గార్డ్ కు చెల్లించవలసిన బకాయిలను వారి వారి ఖాతాలో జమ చేయించాలని కోరుతూ ఇప్పుడు పిలిచిన టెండర్ కూడా వర్కౌట్ సోర్సింగ్ పద్ధతి పై పిలవడానికి అధికారులు సన్నద్ధమవుతున్నారని ఇది కార్మికులకు మంచి చేసే పద్ధతి కాదని గతంలో నగరపాలక సంస్థలో విధులు నిర్వహిస్తున్న 3000 మంది ఔట్సోర్సింగ్ కార్మికులకు ఔట్సోర్సింగ్ పద్ధతి ద్వారా టెండర్లు పిలిచి ఎవరైతే టెండర్లలో పాల్గొంటారు ఆ సొసైటీ వారికి ప్రీమియం చెల్లిస్తూ కార్మికులకు నష్టం గలకుండా వారి వారి ఖాతాలలో కనీస వేతనాలు చట్టం ప్రకారం వేతనాలు జమ చేయడం జరిగిందని, పీఎఫ్ ఈఎస్ఐ సొమ్మును కూడా నగరపాలక సంస్థ వారే వారి వారి ఖాతాలో జమ చేయడం జరిగిందని ఈ విధానం మన రాష్ట్రం మొత్తం కార్మికులందరినీ అవుట్సోర్సింగ్ కార్పొరేషన్ లో చేర్చాక ముందు ఇదే విధానం అమలయిందని ఇదే విధానాన్ని గాంధీ పార్క్ లో సెక్యూరిటీ విధులు నిర్వహించేందుకు పిలిచే టెండర్లలో అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నగరపాలక సంస్థ కమిటీ సభ్యులైన జనరల్ సెక్రెటరీ రాయపూడి కోటి బాబు, ట్రెజరర్ నాగిపోగు సుమన్, వర్కింగ్ ప్రెసిడెంట్ గాలి యేసు బాబు సెక్యూరిటీ గార్డ్ పాల్గొన్నారు.

# టీడీపీ నేత మహాసేన రాజేష్ ఇంట విషాదం..




అమరావతి : టీడీపీ నేత మహాసేన రాజేష్ ఇంట విషాద ఘటన జరిగింది.. రాజేష్ తండ్రి సాధు సుందరసింగ్ ప్రాణాలు కోల్పోయారు. కొంతకాలంగా ఆయన అనారోగ్యంతో బాధపడుతున్నారు.. సోమవారం ఆయన ఆస్పత్రిలో చికిత్సపొందుతూ కన్నుమూశారు. సుందర సింగ్ మరణంపై మంత్రి నారా లోకేష్ సంతపాన్ని తెలిపారు. రాజేష్‌కు ఫోన్ చేసి పరామర్శించినట్లు లోకేష్ ట్వీట్ చేశారు. సాధు సుందరసింగ్ మరణంపై టీడీపీ నేతలు, కార్యకర్తలు సంతాపాన్ని తెలియజేశారు.టీడీపీ అధికార ప్రతినిధి మహాసేన రాజేష్ ఇంట విషాదం. రాజేష్ తండ్రి సరిపెల్ల సాధు సుందరసింగ్ అనారోగ్యకారణాలతో ఆస్పత్రిలో చేరి చికిత్సపొందుతూ కన్నుమూశారు. సాధు సుందరసింగ్ మరణంపై టీడీపీ నేతలు, కార్యకర్తలు సంతాపాన్ని తెలిపారు. ఈ మేరకు సంతపాన్ని తెలియజేస్తూ మంత్రి నారా లోకేష్ ట్వీట్ చేశారు. 'రాష్ట్ర అధికార ప్రతినిధి మహాసేన రాజేష్ తండ్రి శ్రీ సరిపెళ్ల సాధు సుందరసింగ్ మృతి పట్ల సంతాపం తెలియజేస్తున్నాను. ఆయన ఆత్మకు భగవంతుడు శాంతి చేకూర్చాలని ప్రార్థించాను. రాజేష్ కు ఫోన్ చేసి పరామర్శించాను. ధైర్యంగా ఉండాలని చెప్పాను' అన్నారు.రాజేష్ మహాసేనది కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ఉత్తరకంచి గ్రామం. ఆయన తండ్రి సరిపెళ్ల సాధుసుందర సింగ్ అక్కడే నివాసం ఉంటున్నట్లు తెలుస్తోంది. ఆయన గతకొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు.. అయితే సోమవారం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. సాధుసుందర సింగ్ మరణంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.. టీడీపీ నేతలు, కార్యకర్తలు, మహాసేన నేతలు రాజేష్‌ను పరామర్శించి సానుభూతిని తెలిపారు.తండ్రి మరణంపై మహాసేన రాజేష్ ఎమోషనల్ అయ్యారు. 'ప్రతీ ఒక్కరికి తండ్రే మొదటి హీరో.. కొందరు తండ్రులు పిల్లలకు భయం చెప్పి పెంచుతారు.. కానీ నా తండ్రి నాకు ధైర్యం చెప్పి పెంచారు.. 6 సంవత్సరాల క్రితం మా అమ్మ నన్ను సగం అనాధను చేస్తే నిన్న నా తండ్రి కూడా వెళ్లిపోయి పూర్తి అనాథను చేశారు. ఆయన బ్రతికినంత కాలం ఒక్క అబద్దం చెప్పడం నేను వినలేదు.. నాకు ఫోన్ చేసి ధైర్యం చెప్పిన మా యువనాయకులు, లోకేష్ నారా గారికి,సానా సతీష్ అన్నకి,మహాసేనకి, నిన్నటి నుండి నాకు ధైర్యం చెప్తున్న ప్రతీ ఒక్కరికి రుణపడి ఉంటాను' అన్నారు

# కృష్ణా నదిపై కేబుల్ బ్రిడ్జి.. ఈ ప్రాంతంలోనే ఏర్పాటు, తిరుపతికి తగ్గనున్న దూరం



అమరావతి : తెలుగు రాష్ట్రాల మధ్య మరో ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టు అందుబాటులోకి రానుంది. కృష్ణా నదిపై కేబుల్ బ్రిడ్జి నిర్మాణానికి కేంద్రం రెడీ అయింది. రెండు వరుసలతో కేబుల్ కమ్ సస్పెన్షన్ బ్రిడ్జిగా దీన్ని నిర్మిస్తున్నారు. పైనుంచి వాహనాలు.. కింద నుంచి గాజు గ్లాసుతో ప్రకృతి ఆస్వాదించేలా నిర్మాణం ఉండనుంది. ఇది అందుబాటులోకి వస్తే తెలంగాణ నుంచి తిరుపతికి ప్రయాణ దూరం తగ్గనుంది.తెలంగాణ నుంచి తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్లేవారికి గుడ్‌న్యూస్. తిరుపతికి ప్రయాణ సమయం, దూరం తగ్గనుంది. ఈ దిశగా కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. దేశంలోనే తొలిసారిగా రెండు తెలుగు రాష్ట్రాల మధ్య రెండు అంతస్తుల్లో కేబుల్ బ్రిడ్జి నిర్మించనున్నారు. కృష్ణానదిపై ఈ బ్రిడ్జి అందుబాటులోకి రానుంది. ఈ మేరకు భారీ బ్రిడ్జి నిర్మాణానికి కేంద్ర రవాణా హైవేల మంత్రిత్వ శాఖ ఆధీనంలోని స్టాండింగ్ ఫైనాన్స్ కమిటీ తాజాగా ఆమోద ముద్ర వేసింది. గత మూడ్రోజుల క్రితం ఢిల్లీలో భేటీ అయిన ఈ కమిటీ.. బ్రిడ్జి నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.కృష్ణా నది ఇవతల తెలంగాణలోని మల్లేశ్వరం నుంచి నది అవతల ఏపీలోని సంగమేశ్వరం పుణ్యక్షేత్రాలను కలుపుతూ ఈ రెండు వరుసల కేబుల్ బ్రిడ్జి అందుబాటులోకి రానుంది. మూడేళ్లు క్రితమే ఈ కేబుల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాల్సి ఉండగా.. అనుకోని కారణాల వల్ల పనులు పట్టాలెక్కలేదు. తాజాగా.. ఈ ప్రాజెక్టును నేషనల్ హైవేస్ ఒరిజినల్ జాబితాలోకి మార్చారు. దీంతో ఈ ప్రాజెక్టు మరోసారి తెరపైకి వచ్చింది. మొత్తం 800 మీటర్ల పొడవు ఉండే ఈ బ్రిడ్జి నిర్మాణానికి రూ.1,062 కోట్లు ఖర్చు చేయనున్నారు. ఈ మేరకు అంచనాలు రూపొందిచారు. రెండు వరుసలతో కేబుల్ సస్పెన్షన్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టనున్నారు.కృష్ణా నదిపై సోమశిల వద్ద మొదలై.. రెండు వరుసలతో నిర్మించనున్నారు. పర్యాటకులను ఆకట్టుకునేందుకు కేబుల్ కమ్ సస్పెన్షన్ బ్రిడ్జితో నిర్మిస్తున్నారు. ఈ మార్గం గుండా ప్రయాణించేవారు ప్రకృతి అందాలను వీక్షించేందుకు గాను గాజుతో కూడిన నడకదారిని ఏర్పాటు చేస్తారు. ఇలాంటి నిర్మాణం దేశంలో ఎక్కడా లేదు. తొలిసారిగా సోమశిల వద్దనే దీన్ని ఏర్పాటు చేయనున్నారు. ఈ కేబుల్ బ్రిడ్జి కనుక అందుబాటులోకి వస్తే.. తెలంగాణ నుంచి తిరుపతి మధ్య దూరం తగ్గనుంది.ప్రస్తుతం తెలంగాణలోని వివిధ ప్రాంతాల నుంచి తిరుపతికి వెళ్లాలంటే కర్నూలు మీదుగా చుట్టూ తిరిగి వెళ్లాల్సిన పరిస్థితి. కొల్లాపూర్ మీదుగా కృష్ణా నదిని దాటేలా రెండు వరుసల కేబుల్ బ్రిడ్జి అందుబాటులోకి వస్తే ఆ దూరం తగ్గనుంది. దాదాపు 90 కిలో మీటర్లు దూరం తగ్గుతుందని అధికారులు చెబుతున్నారు. మరో రెండు మూడు నెలల్లో కేబుల్ బ్రిడ్జికి టెండర్లను పిలవనున్నట్లు అధికారులు వెల్లడించారు.

# ఏపీ టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థుల ఆస్తుల వివరాలివే.. ముగ్గురిలో ఆయనే బాగా రిచ్



అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల సందడి కనిపిస్తోంది. సోమవారం అభ్యర్థులందరూ నామినేషన్లు దాఖలు చేశారు. టీడీపీ తరఫున బీద రవిచంద్ర యాదవ్, బీటీ నాయుడు, కావలి గ్రీష్మలు నామినేషన్లు వేశారు. బీజేపీ తరఫున సోము వీర్రాజు నామినేషన్ దాఖలు చేశారు. ఈ నలుగురు అభ్యర్థుల ఆస్తుల వివరాలు ఇలా ఉన్నాయి. వీరిలో ఒకరికి మాత్రమే ఎక్కువ ఆస్తులు ఉన్నాయి.ఆంధ్రప్రదేశ్‌లో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థులు సోమవారం నామినేషన్లు దాఖలు చేసిన సంగతి తెలిసిందే. టీడీపీ అభ్యర్థులు బీటీ నాయుడు, బీద రవిచంద్ర, కావలి గ్రీష్మ.. బీజేపీ నుంచి సోము వీర్రాజు నామినేషన్లు వేశారు. నలుగురు అభ్యర్థులు తమ ఆస్తులు, తమపై ఉన్న కేసుల వివరాలను నామినేషన్లతోపాటు సమర్పించిన అఫిడవిట్లలో పేర్కొన్నారు. ఆ వివరాలు ఇలా ఉన్నాయి.కావలి గ్రీష్మ, ఆమె భర్త శ్రీనివాస్ పేరుతో రూ.3.54 కోట్ల స్థిర, చరాస్తులున్నాయని అఫిడవిట్‌లో తెలిపారు. 'గ్రీష్మ వద్ద రూ.1.50 లక్షలు, భర్త వద్ద రూ.3.80 లక్షలు గ్రీష్మ వద్ద రూ.13.50 లక్షల విలువైన 40 క్యారెట్ల వజ్రాలు, రూ.35.37 లక్షల విలువైన 440 గ్రాముల బంగారం, రూ.20 లక్షల విలువైన 20 కిలోల వెండి, ఆమె భర్త వద్ద రూ.17.68 లక్షల విలువైన 220 గ్రాముల బంగారం.. భర్త పేరుతో వివిధ కంపెనీల్లో రూ.33.28 లక్షల విలువైన షేర్లు ఉన్నాయి. మొత్తంగా తమకున్న చరాస్తులు రూ.1.33 కోట్లు' అని తెలిపారు. 'గ్రీష్మ పేరుతో రూ.5 లక్షల విలువైన భూమి, భర్త పేరుతో హైదరాబాద్‌లోని ఓ అపార్ట్‌మెంట్‌లో రూ.40 లక్షల విలువైన 1,300 చదరపు అడుగుల ఫ్లాట్. భర్త పేరిట రూ.94.54 లక్షల అప్పు ఉంది.. కేసులు లేవని' పేర్కొన్నారు.బీటీ నాయుడు తన ఆస్తిని రూ.5.73 కోట్లుగా అఫిడవిట్‌లో పేర్కొన్నారు. కర్నూలు జిల్లా కోసిగి మండలం బెండులగేరిలో ఇల్లు విలువ రూ.10 లక్షలు.. దీనితో కలిపి రూ.3.10 కోట్ల విలువైన స్థిరాస్తులున్నాయని తెలిపారు. 'మూడు బ్యాంకుల్లో రూ.59 లక్షల హోంలోన్‌లు ఉన్నాయని అఫిడవిట్‌లో పేర్కొన్నారు. బ్యాంకుల్లో నగదు రూ.12.28 లక్షలు, ఫిక్స్‌డ్ డిపాజిట్లు రూ.1.20 కోట్లు, ఇతరులకు ఇచ్చిన అప్పులు రూ.50 లక్షలు, బాండ్లు/షేర్లు రూ.10 లక్షలు ఉన్నాయి' అన్నారు. 'టయోటా ఫార్చునర్ కారు రూ.20 లక్షలు .. ఆయన దగ్గర రూ.13 లక్షల విలువైన 150 గ్రాముల బంగారం, భార్య దగ్గర రూ.26 లక్షల విలువైన 300 గ్రాముల బంగారం. నాయుడుకు రూ.1.17 లక్షల విలువైన ఫోన్, భార్యకు రూ.45 వేల విలువైన ఫోన్ ఉన్నాయి. మొత్తంగా నాయుడు కుటుంబం చరాస్తులు: రూ.2.63 కోట్లుగా తెలిపారు. తనపై ఒక కేసు ఉంది' అన్నారు.బీద రవిచంద్రకు కుటుంబ చర, స్థిరాస్తులు కలిపి రూ.41.09 కోట్లు ఉన్నట్లు పేర్కొన్నారు. 'అప్పులు రూ.10.83 కోట్లు.. రవిచంద్ర పేరిట ఒక్క వాహనమూ లేదు. ఆయన భార్య, కుమార్తె పేర్లతో రూ.17.67 లక్షల విలువైన వాహనాలు. ఆయనకు ఒక్కగ్రాము బంగారమూ లేదు. భార్య పేరిట రూ.37 లక్షలు, కుమార్తెకు రూ.5 లక్షల విలువైన ఆభరణాలు ఉన్నాయి' అన్నారు. బ్యాంకుల్లో రూ.69 లక్షలు , మ్యూచువల్ ఫండ్స్/బాండ్లు/డిబెంచర్లు/షేర్లు: రూ.15.09 కోట్లు, ఇతరులకు ఇచ్చిన అప్పులు: రూ.6.73 కోట్లు . ఎన్‌ఎస్-ఎస్/పోస్టల్ సేవింగ్స్/ఇన్సూరెన్స్ పాలసీలు: రూ.35.43 లక్షలు మొత్తం తనకు, తన భార్య, కుమార్తెకు కలిపి చరాస్తులు రూ.23.46 కోట్లు ఉన్నాయి' అని తెలిపారు.'ప్రస్తుత మార్కెట్ విలువ ప్రకారం తన పేరిట రూ.2.31 కోట్లు, భార్య పేరిట రూ.66.28 లక్షల విలువైన వ్యవసాయ భూములు ఉన్నాయి. ఆయన పేరిట రూ.7.35 కోట్లు, భార్య పేరిట రూ.4.19 కోట్ల విలువైన వ్యవసాయేతర భూములు. రవిచంద్ర పేరుతో రూ.97.34 లక్షలు, భార్య పేరిట రూ.1.43 కోట్ల విలువైన నివాస భవనాలు. మొత్తంగా తనకు, తన భార్యకు రూ.17.63 కోట్ల స్థిరాస్తులు ఉన్నాయి.. కేసులు లేవు' అని తెలిపారు.బీజేపీ అభ్యర్థి సోము వీర్రాజు కుటుంబానికి మొత్తం రూ.2.83 కోట్ల విలువైన స్థిర, చరాస్తులున్నాయని పేర్కొన్నారు. 'వీర్రాజు పేరుతో రూ.1.62 కోట్లు, ఆయన భార్య వరలక్ష్మి పేరుతో రూ.1.21 కోట్ల విలువైన ఆస్తులు ఉన్నాయి. వీర్రాజు వద్ద 30 గ్రాములు, ఆయన భార్య వద్ద అరకిలో బంగారం ఉంది. మొత్తంగా రూ.57 లక్షల విలువైన చరాస్తులున్నట్లు ప్రకటించారు. ప్రస్తుత మార్కెట్ విలువ ప్రకారం వీర్రాజు పేరుతో రూ.1,44,82,000 విలువైన వ్యవసాయ, వ్యవసాయేతర భూములు, వాణిజ్య భవనాలున్నాయి. ఆయన భార్య పేరుతో రూ.80 లక్షల విలువైన 5.22 ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. వీర్రాజుకు యూనియన్ బ్యాంకులో రూ.50.14 లక్షల అప్పులున్నాయి' అని తెలిపారు. సోము వీర్రాజుపై నమోదైన మూడు కేసులు పెండింగ్‌లో ఉన్నాయి.

# తెలంగాణలో మరో వేడుకకు అంతా సిద్ధం.. మార్చి 16 నుంచే ప్రారంభం..



హైదరాబాద్: శివ కళ్యాణ మహోత్సవాలు వేములవాడ రాజరాజేశ్వరస్వామి ఆలయంలో మార్చి 16వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. ఆదివారం నుంచి ప్రారంభం కానున్న ఈ ఉత్సవాలు ఐదు రోజుల పాటు ఘనంగా నిర్వహించనున్నారు. మహా శివరాత్రి రోజునే చాలా శివాలయాల్లో వారి కళ్యాణం జరుపుతారు. కానీ.. వేములవాడ ఆలయంలో మాత్రం శివ మహాపురాణం ఆధారంగా కామదహనం తర్వాత శివ కల్యాణం జరిపించడం ఆనవాతీగా వస్తోంది. అభిషేక, నిత్య పూజలను శివకల్యాణోత్సవాల సందర్భం గా రద్దు చేస్తున్నట్లు ఆఫీసర్లు ప్రకటించారు.వేములవాడ రాజన్న ఆలయంలో శివ కల్యాణ మహోత్సవా లకు ముహూర్తం ఖరారైంది. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఈ నెల 16 నుంచి 20 వరకు శివ కల్యాణ మహోత్సవాలు జరగనున్నాయి. ఐదు రోజుల పాటు ఆలయ అధికారులు ఘనంగా ఉత్సవాలను నిర్వహిం చేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. సాధారణ ంగా మహాశివరాత్రి రోజునే వివిధ శివాల యాల్లో స్వామి వారి కల్యాణాన్ని నిర్వహిస్తారు. అయితే వేములవాడ ఆలయంలో మాత్రం శివ మహాపురాణం ఆధారంగా కామదహనం అనంతరం శివ పార్వతుల కల్యాణం జరిపించడం ఆనవాయితీగా కొనసాగుతోంది.ఈ ఉత్సవాల్లో భాగంగా 17వ తేదీ ఉదయం 10:40 గంటల నుంచి మధ్యాహ్నం 12:55 గంటల వరకు పార్వతీ-రాజరాజేశ్వర స్వామి కల్యాణం వైభవంగా నిర్వహించనున్నారు. అలాగే 19వ తేదీన స్వామివారి రథోత్సవం జరగనుంది. ఈ వేడుకలకు రాష్ట్ర నలుమూలల నుంచి శైవ భక్తులు, జోగినులు, శివపార్వతులు హాజరవుతారని ఆలయ అధికారులు తెలిపారు.శివ కల్యాణోత్సవాల సందర్భంగా ఆలయంలో అభిషేకం, నిత్య పూజలు, సత్యనారాయణ వ్రతం, లింగార్చన, అన్నపూజలు, చండీ సహిత రుద్రహోమం రద్దు చేస్తున్నట్టు అధికారులు ప్రకటించారు.వీటిని ఆలయానికి వచ్చే భక్తులు గమనించాలన్నారు. ఇక 16వ తేదీ రాత్రి 11:30 గంటల నుంచి 17వ తేదీ మధ్యాహ్నం 2:00 గంటల వరకు కోడెల టికెట్ల జారీ నిలిపివేస్తామనీ.. ఈ విషయాన్ని కూడా భక్తులు గమనించాలని ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. శ్రీరాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో రేపటి నుంచే అంటే మార్చి 12 నుంచి 14 వరకు మూడు రోజుల పాటు డోలా ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఆలయ అర్చకులు, వేద పండితులు మూడు రోజుల పాటు పార్వతీరాజరాజేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు.త్రిరాత్రి ఉత్సవాల్లో భాగంగా అద్దాల మండపంలో పార్వతీ-రాజరాజేశ్వర స్వామి, లక్ష్మీ అనంత పద్మనాభ స్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి డోలోత్సవం నిర్వహిస్తారు. ఈ మహోత్సవాల్లో పాల్గొనే భక్తుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తుల రద్దీని క్రమబద్ధీకరించేందుకు ఆలయ ప్రాంగణంలో విస్తృత భద్రతా ఏర్పాట్లు చేయనున్నారు. శివుని కల్యాణ మహోత్సవాలను స్వయంగా చూసేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉంది. వచ్చిన వారి వాహనాలకు పార్కింగ్ సదుపాయం, భక్తులకు నీళ్ల సౌకర్యాలను కూడా కల్పించినట్లు తెలిపారు.

# ఏపీలో కొత్తగా మరో నాలుగు లైన్ల నేషనల్ హైవే.. ఈ రూట్‌లోనే, అక్కడ కొత్త బ్రిడ్జిల నిర్మాణం



అమరావతి : ఏపీలో కోస్తా జిల్లాలను ఉత్తరాంధ్రను కనెక్ట్ చేస్తూ నేషనల్ హైవే నిర్మాణం శరవేగంగా సాగుతోంది. ఈ మేరకు రాజమహేంద్రవరం నుంచి విజయనగరం వరకు 516-ఈ నేషనల్ హైవే పనుల్లో స్పీడ్ పెంచారు. ఈ హైవేను నాలుగు లైన్లుగా నిర్మిస్తుండగా.. ఎప్పుడో బ్రిటీష్ కాలంలో నిర్మించిన బ్రిడ్జిలకు కూడా మోక్షం కలుగుతోంది. ఆ పాత బ్రిడ్జిల్ని తొలగించి.. ఇప్పుడు కొత్తగా బ్రిడ్జిలను నిర్మిస్తున్నారు.ఏపీలో హైవేల నిర్మాణ పనులు వేగవంతం అయ్యాయి. కోస్తా ప్రాంతాన్ని ఉత్తరాంధ్రను కనెక్ట్ చేస్తున్న జాతీయ రహదారి 516-ఈ ( రాజమహేంద్రవరం నుంచి విజయనగరం) పనులు కీలక దశకు చేరుకన్నాయి. ఈ హైవే నిర్మాణంతో ఎప్పుడో బ్రిటీష్ కాలంలో నిర్మాణం చేసిన బ్రిడ్జిలకు ఇప్పుడు మోక్షం కలుగుతోంది. ఆ పాత బ్రిడ్జిల స్థానంలో కొత్త బ్రిడ్జిలను నిర్మిస్తున్నారు. ప్రస్తుతం అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలంలో బ్రిటిష్ కాలంనాటి బ్రిడ్జిలను తొలగించి.. కొత్తవాటిని నిర్మిస్తున్నారు.. ఈ పనులు కూడా దాదాపు ముగింపు దశకు వచ్చాయి.బ్రిటిష్ కాలంలో కొయ్యూరు మండలంలోని పెదమాకవరం పంచాయతీ రామరాజుపాలెం దగ్గర.. మాకవరం- నడింపాలెం మధ్య బ్రిడ్జిల్ని నిర్మించారు. గతేడాది వరకు ఈ బ్రిడ్జిల ద్వారానే రాకపోకలు కొనసాగాయి.. ఇప్పుడు కొత్త బ్రిడ్జిల నిర్మాణం జరుగుతోంది. అనకాపల్లి జిల్లా కృష్ణదేవిపేట నుంచి అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి వెళ్లే మెయిన్ రోడ్డులో ఎప్పుడో బ్రిటిష్ పాలనలో బ్రిడ్జిలను నిర్మించారు. ఆ బ్రిడ్జిలకు కనీసం మరమ్మతులు చేసిన పరిస్థితులు కూడా లేవు. బ్రిడ్జిల రెయిలింగ్ దెబ్బతిన్నా పట్టించుకునేవారు లేకుండా పోయారు. వాహనదారులు ఆ బ్రిడ్జిల మీదుగా బిక్కుబిక్కుమంటూ వెళ్లేవారు.తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం నుంచి విజయనగరం వరకు జాతీయ రహదారి 516-ఈ పనులు జరుగుతున్నాయి. దీంతో కొయ్యూరు మండలంతో పాటుగా ఈ రూట్‌లో ఉన్న బ్రిడ్జిలను కొత్తగా నిర్మిస్తున్నారు. రామరాజుపాలెం, పి.మాకవరం బ్రిడ్జిలకు మోక్షం దక్కింది. కూలిపోయే దశకు చేరిన ఈ రెండు బ్రిడ్జిలను పూర్తిగా తొలగించి వాటి స్థానంలో కొత్తగా బ్రిడ్జిలను నిర్మించారు.. ఈ వంతెనలకు అప్రోచ్ రోడ్డు పనులు చేపట్టారు. కొత్తగా బ్రిడ్జిలను నిర్మిస్తుండటంతో వాహనారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అలాగే రాజమహేంద్రవరం విజయనగరం మధ్య జాతీయ రహదారి 516-ఈ పనుల్లో భాగంగా ఘాట్ రోడ్లను కూడా శరవేగంగా నిర్మిస్తున్నారు. పెండింగ్ పనుల్ని వేగవంతం చేశారు. ఈ నేషనల్ హైవే పూర్తయితే ఉత్తరాంధ్ర-కోస్తా జిల్లాల మధ్య కనెక్టవిటీ పెరుగుతుంది. ప్రయాణ సమయం కూడా తగ్గుతుంది అంటున్నారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

# విచారణకు రావాలంటూ సీఐడీ నోటీసులు..



అమరావతి : మాజీ ఎంపీ విజయసాయిరెడ్డికి మంగళగిరి సీఐడీ పోలీసులు నోటీసులు జారీ చేశారు. మార్చి 12 అంటే.. బుధవారం విచారణకు రావాలని ఆదేశించారు. కాకినాడ పోర్టు వాటాల బదిలీ విషయంలో విజయసాయిరెడ్డిపై కేసు నమోదైంది. తన నుంచి అక్రమంగా పోర్టు వాటాలను బదిలీ చేయించుకున్నారని విజయసాయిరెడ్డిపై కేవీ రావు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు విచారణకు రావాలంటూ సీఐడీ అధికారులు నోటీసుల్లో పేర్కొన్నారు. బుధవారం ఉదయం 11 గంటల కల్లా మంగళగిరి సీఐడీ కార్యాలయం వద్ద విచారణ కు హాజరు కావాలంటూ ఆదేశించారు.కేవీ రావు ఫిర్యాదు మేరకు కాకినాడ పోర్టు వాటాల బదిలీపై సాయిరెడ్డితోపాటు మొత్తం ఐదుగురిపై సీఐడీ కేసు నమోదు చేసింది. ఈ కేసులో ఏ-1 విక్రాంత్ రెడ్డి, ఏ-2 విజయసాయిరెడ్డి, ఏ-3 శరత్ చంద్రారెడ్డి, ఏ-4 శ్రీధర్, ఏ-5గా అరబిందో రియాల్టీ ఇన్ఫ్రా ఉన్నారు. మరోవైపు ఇదే కేసులో ఈడీ ఎదుట విచారణకు సైతం సాయిరెడ్డి హాజరయ్యారు. తాజాగా ఇచ్చిన నోటీసుల్లో 506, 384, 420, 109, 467, 120(బీ) రెడ్ విత్ 34 ఐపీసీ సెక్షన్లను సీఐడీ అధికారులు ప్రస్తావించారు. మాజీ ఎంపీ సాయిరెడ్డికి సీఐడీ ఎస్పీ నోటీసులు అందించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ కేసులో విక్రాంత్ రెడ్డికి ఊరట లభించింది. ముందస్తు బెయిల్ మంజూరు చేసింది ఏపీ హైకో ర్టు. అయితే సీఐడీ ఎలాంటి ప్రశ్నలు వేస్తుందన్న ఆసక్తి నెలకొ ంది. ఇప్పటికే ఈడీ ఎదుట ఆయన హాజరైన నేపథ్యంలో సీఐ డీ ఎలాంటి విచారణ చేపడుతుందనేది చూడాలి. అయితే వైసీపీ నుంచి ఇప్పటికే వైదొలిగారు విజయసాయిరెడ్డి. తన ఎంపీ పదవికి కూడా రాజీనామా చేసి.. రాజకీయ సన్యా సంలో ఉన్నారు. ఇప్పుడు కేసులు కోర్టులు అంటూ ఆయన తిరగాల్సిన పరిస్థితి నెలకొంది. విజయసాయిరెడ్డి ఇప్పటివరకు ఈ కేసు విషయంలో కోర్టుకు వెళ్లలేదు. అయితే ఆయన ముందస్తు బెయిల్ దాఖలు చేస్తారా లేదా అనేది తెలియాల్సి ఉంది.

# ఏపీలో అదరగొడుతున్న ఎండలు.. ఈ జిల్లాల్లో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి



అమరావతి : ఏపీలో ఎండల తీవ్రత కనిపిస్తోంది.. రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఎండలతో పాటుగా వేడిగాలుల దెబ్బకు జనాలు అల్లాడిపోతున్నారు. సోమవారం కూడా రికార్డ్ స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాయలసీమలో ఉష్ణోగ్రతలు రికార్డ్ స్థాయిలో నమోదైతే.. కోస్తా, ఉత్తరాంధ్ర జిల్లాల్లో వేడిగాలులు వీస్తున్నాయి. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరుతున్నారు. మార్చిలోనే పరిస్థితి ఇలా ఉంటే.. ఏప్రిల్, మే నెలలో పరిస్థితి ఏంటని చర్చ.ఏపీలో ఎండలు, వేడిగాలులతో జనాలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.. ఉష్ణోగ్రతలు రికార్డ్ స్థాయిలో నమోదవుతున్నాయి. ఇవాళ అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరం, వరరామచంద్రాపురం.. ఏలూరు జిల్లా వేలేరుపాడు.. పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ, సీతంపేట.. శ్రీకాకుళం జిల్లా బూర్జ, హీర, లక్ష్మీనర్సుపేట మండలాల్లో తీవ్ర వడగాల్పులు ప్రభావం చూపే అవకాశం ఉన్నట్లు ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు.ఇవాళ వడగాల్పులు వీచే అవకాశం ఉన్న మండలాలు 62 ఉన్నాయని తెలిపారు. శ్రీకాకుళం జిల్లా-11, విజయనగరం-16, పార్వతీపురం మన్యం-10, అల్లూరి సీతారామరాజు -10, అనకాపల్లి-2, కాకినాడ-1, కోనసీమ-1, తూర్పుగోదావరి-8, ఏలూరు-3 మండలాల్లో వడగాల్పులు ప్రభావం చూపుతాయని తెలిపారు. సోమవారం నంద్యాల జిల్లా బండి ఆత్మకూరులో 38.3 డిగ్రీల అత్యధిక ఉష్ణోగ్రత నమోదైంది. చిత్తూరు జిల్లా గుడిపాలలో 37.3 డిగ్రీలు నమోదయ్యాయి. కోస్తాతో పాటుగా రాయలసీమలో కూడా ఎండలు మండిపోతున్నాయి.. కొన్ని జిల్లాల్లో ఏకంగా 40 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదుకావడంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. కొన్ని జిల్లాల్లో వేడి గాలుల ప్రభావం ఇంకా లేదు.. మార్చిలో వేడిగాలుల తీవ్రత కూడా పెరుగుతుందని.. జాగ్రత్తలు అవసరం అంటున్నారు.గతంలో ఎప్పుడూ లేని విధంగా ఫిబ్రవరిలోనే అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఫిబ్రవరి, మార్చి నెలల్లోనే ఎండ ఇలా ఉంటే ఇక ఏప్రిల్-మే నెలల్లో పరిస్థితేంటి అని జనాలు భయపడిపోతున్నారు. గతంలో కంటే ఈసారి ఎండల తీవ్రత అధికంగా ఉండే అవకాశం ఉందంటు న్నారు. ప్రజలు వీలైనంత వరకు ఇంట్లోనే ఉంటే మంచిదని.. వృద్ధులు, గర్భిణులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచి స్తున్నారు.ఎండాకాలం కాబట్టి తగినంత నీరు తాగుతుండాలని.. చల్లని ప్రదేశాల్లో ఉండాలని సూచనలు చేస్తున్నారు. తేలికపాటి, కాటన్ దుస్తులను ధరించడం మంచిదని.. పండ్లు, కూరగాయలు వంటి పోషకాహారం తీసుకోవాలి అంటున్నారు. ఒకవేళ వడదెబ్బ తగిలితే ఆలస్యం చేయకుండా వైద్యులను సంప్రదించి చికిత్స తీసుకోవాలని.. డీహైడ్రేషన్‌కు గురి కాకుండా జాగ్రత్తగా ఉండాలంటున్నారు. మొత్తం మీద ఏపీలో ఎండల దెబ్బకు జనాలు అల్లాడిపోతున్నారు.

# ఆదివాసీ పల్లెకు రాష్ట్ర గవర్నర్.. ఆ గ్రామాన్నే ఎందుకు దత్తత తీసుకున్నారో తెలుసా..!



అమరావతి : గవర్నర్ దత్తత గ్రామం ములుగు జిల్లాలోని కొండపర్తి గ్రామాన్ని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మార్చి 11న సందర్శించనున్నారు. దత్తత అనంతరం దశ తిరిగేలా ఆ గ్రామాన్ని ఇప్పటికే అనేక విధాలుగా రూపు దిద్దుతున్నారు. గవర్నర్ పర్యటన నేపథ్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు జిల్లా అధికారులు.గత ఏడాది ఆగస్టు మాసంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ములుగు జిల్లాలో రెండు రోజుల పాటు పర్యటించారు. ఈ సందర్భంగా జిల్లాలో అభివృద్ధికి నోచుకోని గ్రామాలను దత్తత తీసుకొని దశ మారేలా చేయాలని మంత్రి సీతక్క కోరారు. ఈ నేపథ్యంలో తాడ్వాయి మండలంలోని కొండపర్తి గ్రామాన్ని దత్తత తీసుకుని అభివృద్ధి చేయబోతున్నట్లు గవర్నర్ తెలిపారు.కొండపర్తి గ్రామంలో మొత్తం 68 ఆదివాసి కుటుంబాలు ఉంటాయి.. ఈ గ్రామంలో సంపూర్ణంగా ఇందిరమ్మ ఇల్లు నిర్మించేందుకు అధికారులు ప్రతిపాదించారు. మహిళలు, యువతకు వృత్తి నైపుణ్య శిక్షణ ఇచ్చేందుకు 30 లక్షలతో కమ్యూనిటీ భవనాల నిర్మించారు. గవర్నర్ చేతుల మీదుగా కుట్టు మిషన్లు, కారం పొడి మిల్లు లబ్ధిదారులకు అందించనున్నారు. 10 లక్షల రూపాయల వ్యయంతో శిథిలావస్థలో ఉన్న పాఠశాలకు మరమ్మత్తులు చేసి, డిజిటల్ బోధన జరిగేలా ఏర్పాటు చేశారు. అంతేకాదు అంగన్వాడి కేంద్రానికి ఎనిమిది లక్షలతో ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టారు.ఆదివాసీ పోరాటాలకు స్ఫూర్తి నింపేలా గ్రామ కూడలిలో ఆరు లక్షల రూపాయల వ్యయంతో కొమరం భీం, బిర్సాముండా విగ్రహాలను ఏర్పాటు చేశారు. వీటిని మంత్రి సీతక్క తో కలిసి రాష్ట్ర గవర్నర్ ప్రారంభిస్తారు. గ్రామంలో సిసి రోడ్లు, మురుగునీటి కాలువలు నిర్మాణానికి ప్రణాళికలు రూపొందించారు. కేవలం 68 కుటుంబాలు మాత్రమే ఉన్న ఈ గ్రామంలో 90 మంది ఓటర్లు ఉన్నారు. జనాభా, ఓటర్లు తక్కువ ఉన్న ఈ గ్రామాన్ని గతంలో ఎవరూ పట్టించుకునే వారు కాదని విమర్శలు ఉన్నాయి. కొండపర్తి గిరిజనులతో బంధుత్వం ఉన్న మంత్రి సీతక్క గ్రామాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు. అధికారం ఉన్న లేకపోయినా తరచూ గ్రామానికి వచ్చి ఇక్కడ సమస్యలు తెలుసుకుని పరిష్కరించేవారు. అటవీ శాఖ ఆంక్షలు కొండపర్తి అభివృద్ధికి ఒక గ్రహణంగా మారింది. గవర్నర్ దత్తతతో కొండపర్తిపై ఇప్పుడు ప్రత్యేక దృష్టి పడింది. అభివృద్ధి పనులు పరుగులు పెడుతున్నాయి. కొండపర్తి గ్రామాన్ని గవర్నర్ విష్ణు దేవ వర్మ సందర్శించనున్నారు.. హైదరాబాద్ నుండి రోడ్డు మార్గంలో బయలుదేరి ఉదయం 11 గంటలకు కొండపర్తి గ్రామానికి చేరుకుంటారు.. 11 గంటల నుండి 12: 30 నిమిషాల వరకు కొండపర్తిలోనే గడుపుతారు. మంత్రి సీతక్క తో కలిసి వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తారు..అక్కడనుండి 12:45 నిమిషాలకు మేడారం చేరుకుంటారు.. మేడారం సమ్మక్క సారక్క దేవతలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటారు. అనంతరం 1 గంట నుండి 2 గంటల వరకు మేడారం ఐటీడీఏ గెస్ట్ హౌస్ లో విశ్రాంతి తీసుకుంటారు. అక్కడే మధ్యాహ్న భోజనం చేసిన అనంతరం తిరిగి 2 గంటలకు హైదరాబాద్ బయలుదేరుతారు. గవర్నర్ పర్యటన నేపథ్యంలో పోలీసులు పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేపట్టారు.

# ఇక పుస్తకాల మోతకు గుడ్‌బై.. పాఠశాల విద్యలోనూ సెమిస్టర్ విధానం షురూ!



అమరావతి : ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యార్థులకు పుస్తకాల మోత తగ్గించేందుకు విద్యాశాఖ మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై పాఠశాల స్థాయిలోనూ సెమిస్టర్ విధానాన్ని అమలు చేయనుంది. దీంతో ఒకటో తరగతి నుంచి తొమ్మిదో తరగత వరకు విద్యార్థులందరికీ సెమిస్టర్ల వారీగా పాఠ్యపుస్తకాలు అందించనుంది. మొదటి సెమిస్టర్ పాఠ్య పుస్తకాలను బడులు తెరిచిన తర్వాత జూన్‌లో ఇస్తారు. మొదటి సెమిస్టర్ పూర్తయ్యాక రెండో సెమిస్టర్ పుస్తకాలు కూడా అందజేస్తారు. సెమిస్టర్ విధానం వల్ల ఒకటి, రెండు తరగతుల విద్యార్థులకు కేవలం రెండు పుస్తకాలే ఉంటాయి. ఇప్పటివరకు పాఠ్యపుస్తకాలు, వర్క్‌బుక్‌లతో కలిపి మొత్తం ఆరు పుస్తకాలు ఇచ్చేవారు. విద్యాశాఖ తాజా నిర్ణయంతో తెలుగు, ఆంగ్లం, గణితం పాఠ్య పుస్తకాలను కలిపి ఒకే పుస్తకంగా, వీటికి సంబంధించిన వర్క్‌బుక్‌లను మరొక పుస్తకంగా ఇస్తారన్నమాట. ఈ రెండు పుస్తకాలు రెండు సెమిస్టర్లుగా విద్యార్థులకు అందిస్తారు.ఇక మూడు, నాలుగు, ఐదు తరగతులకు నాలుగు పాఠ్యపుస్తకాల చొప్పున అందిస్తారు. తెలుగు, ఇంగ్లిష్ సబ్జెక్టులకు కలిపి ఒకటి, గణితం, ఈవీఎస్ కలిపి మరొకటి ఉంటుంది. ఇక వీటికి వర్క్‌బుక్‌లను మరో రెండు ఇస్తారు. ఇలా చేయడం ద్వారా విద్యార్థులకు పుస్తకాల మోత భారీగా తగ్గనుంది. అటు ఆరు నుంచి 9వ తరగతి వరకు కూడా విద్యార్థుల పాఠ్యపుస్తకాలను భారీగా తగ్గించారు. తెలుగు, ఆంగ్లం, హిందీలకు కలిపి ఒకే పుస్తకంగా రానుంది. మిగతావి మాత్రం సబ్జెక్టు వారీగా విడివిడిగా అందిస్తారు. అంతేకాకుండా అన్ని తరగతుల పుస్తకాల సైజు కూడా బాగా తగ్గింది. ముఖ్యంగా లాంగ్వేజ్ పుస్తకాలన్నీ ఒకే పుస్తకంగా రావడంతో బరువు చాలా వరకు తగ్గింది. ఈ మేరకు విద్యాశాఖ మంత్రి లోకేశ్ ఆదేశాల ప్రకారం సెమిస్టర్ విధానాన్ని తీసుకొచ్చినట్లు అధికారులు తెలిపారు.మరోవైపు మోడల్ విద్యను ప్రవేశపెట్టేందుకు కూడా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. మొత్తం 10 వేల వరకు మోడల్ ప్రాథమిక పాఠశాలలను ఏర్పాటు చేయనుంది. పిల్లల ఆటలకు ప్రాధాన్యం ఇచ్చేలా 'యాక్టివ్ ఆంధ్ర' కార్యక్రమాన్ని తీసుకొస్తోంది. సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లు కూడా కొత్త విద్యాసంవత్సరం ప్రారంభంలనే ఇవ్వాలని నిర్ణయించింది. ఉపాధ్యాయుల బదిలీలకు కొత్త చట్టం తీసుకురావడంతోపాటు ఉపాధ్యాయుల సర్వీసు వివరాలను ఆన్‌లైన్ చేసింది. తద్వారా ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలకు ఇదే ప్రామాణికంగా మారనుంది. అలాగే వచ్చే ఏడాది పాఠశాలల్లో లైబ్రరీలు, కంప్యూటర్ ల్యాబ్‌లు ఏర్పాటు చేయనున్నారు. వచ్చే ఏడాది నుంచి ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో ఎన్‌సీఈఆర్టీ సిలబస్‌ను తీసుకొస్తున్నారు. ఇలా ఎన్నో విప్లవాత్మక మార్పులను విద్యావిధానంలో వచ్చే విద్యా సంవత్సరం నుంచే ప్రారంభంకానున్నాయి.

# ఆ ఏడుగురు ఎక్కడ..? రంగంలోకి రోబోలు.. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ రెస్క్యూ ఆపరేషన్ వేగవంతం..



హైదరాబాద్: 18 రోజులు గడుస్తున్నాయి.. ఒక్కరి జాడే తెలిసింది. మిగిలిన ఏడుగురి కోసం ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో అన్వేషణ కొనసాగుతోంది. కేరళకు చెందిన రెండు క్యాడవర్ డాగ్స్ ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో మృతదేహాల వెలికితీతలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఎస్ఎల్‌బీసీ టన్నెలో క్యాడవర్ డాగ్స్ గుర్తించిన స్పాట్‌లో తవ్వకాలు జరుపుతున్నారు రెస్క్యూ సిబ్బంది.. గురుప్రీత్‌సింగ్ మృతదేహం లభించిన ప్రాంతంలోనే మిగిలిన వారి మృతదేహాలు కూడా ఉండవచ్చని అనుమానిస్తున్నాయి రెస్క్యూ టీమ్స్. అందుకే అదే ప్రాంతంలో జాగ్రత్తగా తవ్వకాలు కొనసాగిస్తున్నాయి. అయితే.. మంగళవారం ఎస్ఎల్‌బీసీ టన్నెల్ రెస్క్యూ ఆపరేషన్‌లో రోబోలు కూడా భాగస్వామ్యం కానున్నాయి..హైదరాబాద్‌కు చెందిన అన్వీ రోబోటిక్ బృందం ఒక రోబోతో టన్నెల్ లోపలికి వెళ్లింది. టన్నెల్‌లో రోబోను ఎలా ఉపయోగించాలన్న అంశంపై డెమో నిర్వహిం చనుంది. డెమో తర్వాత రెస్క్యూ ఆపరేషన్స్‌లోకి మరో రెండు రోబోలను రంగంలోకి దింపనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఐఐటీ మద్రాస్ ప్రొఫెసర్, హైదరాబాద్ అన్వీ రోబోటిక్ టీమ్‌తో ఈ ఆపరేషన్ కొనసాగనుంది.. ఇప్పటికే క్యాడవర్ డాగ్స్ గుర్తించిన 2వ స్పాట్‌లో ఏడుగురి ఆచూకీ కోసం తవ్వకాలు జరుపుతున్నా మని.. ప్రస్తుతం షిఫ్టుల వారీగా 11 ఏజెన్సీల సిబ్బంది రెస్క్యూ టీమ్స్ ఆపరేషన్స్‌లో పాల్గొంటున్నట్లు అధికారులు ప్రకటించారు. ఇవాళ.. హైదరాబాద్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎక్సలెన్స్ రోబోటిక్స్ కంపెనీ బృందంతోపాటు.. 110 మంది రెస్క్యూ సిబ్బంది కూడా టన్నెల్ లోకి వెళ్లారు.. అక్కడ పరిస్థితులను బట్టి తవ్వకాలు జరుపుతున్నారు.కాగా.. ఎస్ఎల్‌బీసీ సొరంగం లోపల నీరు, బురదతో సహా పరిస్థితులు సవాలుగా మార డంతో, రెస్క్యూ సిబ్బందికి ఎటువంటి ప్రమాదం జరగకుండా ఉండటానికి తెలంగాణ ప్రభుత్వం రోబోలను మోహరించాలని నిర్ణయించింది .హైదరాబాద్‌కు చెందిన ఈ ప్రైవేట్ కంపెనీ రోబో నిపుణుల సేవలను ఉపయోగించి ఈ ఆపరేషన్ చేపట్టడానికి ప్రభుత్వం నాలుగు కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందని రాష్ట్ర నీటిపారుదల మంత్రి ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి మార్చి 8న తెలిపారు.మరోవైపు దేశం నలుమూల నుంచి వచ్చిన నిపుణుల సలహాలు, సూచనలు తీసుకొని.. అత్యాధునిక సాంకేతికతను వినియోగిస్తున్నారు. అయినా ఆశించిన స్థాయిలో ఫలితం దక్కడం లేదు. టన్నెల్ లోపలికి వెళ్లే పరిస్థితులు అనుకూలంగా లేవు. దీంతో రోబోలను వినియోగిస్తున్నారు.. రాళ్లు, మట్టి, నీళ్లలో టీబీఎం శకలాలు కూరుకుపోవడంతో రెస్క్యూ సిబ్బంది ప్రమాదాల బారిన పడకుండా రోబోలను తీసుకొచ్చారు..మరోవైపు టన్నెల్‌లో మినీ జేసీబీలతో శిథిలాలు తొలగిస్తున్నారు. కన్వేయర్ బెల్ట్ పూర్తిస్థాయిలో అందుబాటులోకి రాగా.. టన్నెల్ ఎండ్ పాయింట్ సమీపంలో టీబీఎం మిషన్ ముందు భాగం పూర్తిగా బురదలో కూరుకుపోయింది. అలానే టీబీఎం మిషన్ వెనుకభాగం శకలాల తొలగింపు వేగంగా సాగుతుండగా.. రెండు మినీ ప్రొక్లెయిన్స్ ఉపయోగించి రెస్క్యూ టీం శకలాలు తొలగిస్తున్నారు. జీరో పాయింట్ వద్ద చివరి 50 మీటర్లు సంక్లిష్టంగా ఉందని సిబ్బంది చెబుతున్నారు. ఇందుకోసమే రోబోలను వినియోగిస్తున్నారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

# "Community Rallies for Mohan Sai Pothugunta After Shooting Incident"

Mohan Sai Pothugunta, a young man from the Telugu community, is currently battling for his life in the hospital after being critically injured in a shooting incident. This tragic event unfolded late at night while he was seated in a vehicle in the East Memphis area of Tennessee. A gunman, in a shocking act of violence, targeted Sai, discharging multiple bullets through the car's front window, hitting him in both the shoulder and upper arm.Following the attack, Sai managed to drive to a nearby petrol station from where he sought emergency assistance by calling 911. The swift response ensured he was quickly transported to a medical facility, although his condition remains dire. The community has been left reeling from this sudden and brutal act of violence, with many rallying to support Sai in his moment of need.In response to the critical situation faced by her brother, Sujana Peram initiated a fundraising campaign on gofundme.com. Her heartfelt appeal to the community highlighted the family's shock and urgent requirement for financial support to manage the hefty medical bills associated with intensive care. The generosity of the community has been evident, with donations swiftly accumulating to reach $15,000 so far.Despite the swift mobilization of support for Sai, the authorities have yet to make any significant breakthroughs in the case. The search for the assailant continues, with law enforcement keen to gather any leads that could help apprehend the individual responsible for this heinous act. The incident has left many questions unanswered, and the community anxiously awaits further updates from the police.The incident involving Mohan Sai Pothugunta has not only highlighted the immediate need for support for the victim and his family but also raised broader concerns about safety and violence. As donations continue to pour in, the expression of solidarity from the community provides a glimmer of hope during this difficult time. The incident underscores the unpredictable nature of violence and the importance of community support in the aftermath of such events.

# "US Cuts 83% of USAID Programs in Shift to Prioritize National Interests"




The US has made a significant shift in its approach to international aid, with Secretary of State Marco Rubio announcing a dramatic reduction in the number of programs funded through the US Agency for International Development (USAID). This decision comes after a comprehensive six-week evaluation, leading to the termination of the majority of these programs. "After a six-week review, we are officially ending 83% of the programs in USAID. We cancelled 5200 contracts. Although billions of dollars have been spent so far, there has been no result and in some cases, there were negative results. However, America's national interests are paramount. Thank you to the DoS staff who worked hard for these reforms," Rubio revealed in a tweet, highlighting the government's focus on putting American interests first.Following discussions with Congress, it was resolved that financial support would continue for a select number of programs, signifying a more selective approach to international aid moving forward. This decision reflects the administration's broader strategy under President Donald Trump, who has been actively streamlining USAID's operations. Trump, in his second term as President, has taken a firm stance on scrutinizing the effectiveness of USAID operations, resulting in the temporary suspension of funding for thousands of programs globally and the departure of numerous employees associated with these initiatives.Amid these sweeping changes, there has been a flurry of legal activity challenging Trump's decision to halt financial aid. Several lawsuits have emerged, contesting the suspension of funds, indicating a contentious response to the administration's policies. This legal pushback underscores the complex nature of international development assistance and the varied opinions on the best way to manage and distribute such aid.In summary, the US government's decision to significantly reduce its international aid programs through USAID marks a pivotal change in its foreign assistance strategy. By focusing on a smaller set of programs and emphasizing national interests, the administration aims to streamline its efforts and ensure more effective use of resources. This move, while controversial, reflects a broader trend of reevaluating and refining government operations to better align with strategic objectives.

# Google's Gurgaon Office: A Peek into the Ultimate Workplace




A recent showcase of Google's Gurgaon office through a video tour has captivated millions on social media, revealing a workplace designed to foster both productivity and well-being. The video, shared by couture designer Shivangi Gupta of Shantnu & Nikhil, has garnered over 13 million views, highlighting the office's unique amenities. From a micro kitchen stocked with snacks to a games room and nap room for rest, Google's office environment goes above and beyond the standard office setup.The Gurgaon office not only features traditional amenities but also includes unique additions like a tech vending machine for on-demand access to essential gadgets and an entertainment room filled with musical instruments. These facilities underscore Google's commitment to creating an environment that supports creativity and comfort. Comfortable seating areas throughout the office encourage a relaxed yet productive atmosphere, facilitating collaboration among employees.The video's popularity on social media has sparked widespread admiration for Google's innovative approach to workplace culture. Comments from viewers have expressed envy and approval, with one user declaring, "This is what an ideal office looks like!" The inclusion of nap rooms and relaxation zones with massage chairs has been particularly praised, with many recognizing their importance for enhancing productivity and mental health.Google's investment in its Gurgaon office exemplifies the company's broader philosophy towards employee satisfaction and workplace design. By offering a range of facilities that cater to the diverse needs of its workforce, Google sets a high standard for what a modern workplace can be. This approach not only attracts top talent but also contributes to a culture of efficiency and happiness among its employees.In conclusion, Google's Gurgaon office is a testament to the company's innovative and thoughtful approach to workplace design. The attention to detail in providing amenities that cater to both the professional and personal needs of employees demonstrates a deep understanding of the factors that contribute to a productive and satisfying work environment. This office not only serves as a model for others to follow but also highlights the increasing importance of employee well-being in the modern workplace.

# X Faces Sophisticated Cyberattack, Elon Musk Reveals Ongoing Threat




On a recent day, X, previously known as Twitter, experienced a significant disruption that left users across the globe unable to use their accounts as they normally would. This led to widespread speculation about the nature of the problem, initially believed to be an isolated issue. However, the reality was far more concerning. Elon Musk, the face behind the social media powerhouse, revealed that the platform was in fact under a sophisticated cyberattack. He shared insights into the incident, saying, "There was (still is) a massive cyberattack against ??. We get attacked every day, but this was done with a lot of resources. Either a large, coordinated group and/or a country is involved. Tracing." This statement underscored the severity of the attack and hinted at the possibility of it being orchestrated by a highly capable entity or even a nation-state.In the realm of modern digital communication, X stands out as a crucial hub for the dissemination of information and news, making any disruption in its services more than just a minor inconvenience. The platform's significance is highlighted by its rapid response to the recent cyberattack, demonstrating its preparedness to tackle such challenges. Despite the lack of specifics from Musk about who was behind the attack or its exact nature, efforts to restore normal service were swift, allowing many users to regain access shortly after the incident was acknowledged.These efforts to counter the cyberattack and restore service highlight the resilience and rapid response capabilities of X's technical team. Their ability to quickly bounce back from such a significant security challenge reassures users about the platform's reliability, even in the face of sophisticated cyber threats. As digital platforms continue to play a pivotal role in our daily lives, the importance of safeguarding them against malicious attacks cannot be overstated. This incident serves as a reminder of the ongoing battles in the cyber realm and the need for constant vigilance and improvement in cybersecurity measures.

# Pithapuram Is Pawan Kalyan's Adda, MLC Issue Is For TDP: JanaSena Says



Andhra Pradesh politics are slowly but surely heating up with the evident irregularities in the NDA alliance here. There are occasional breakaway incidents involving the TDP and JSP candidates which has become a topic of discussion now.In this context, something untoward happened today as TDP couldn't allocate the MLC post to SVSN Va rma who sacrificed this Pithapuram assembly seat for Pa wan Kalyan.While speaking on this matter, Nadendla Man ohar who is the number 2 in JSP made an interesting comment. "There's no case of sacrifice or adjustments in Pithap uram. This constituency is Pawan Kalyan garu's adda and it will remain that way forever. Who is someone else to interfere here?" Nadendla said.About SVSN Varma not getting the MLC quota seat despite sacrificing the Pithapuram seat for Pawan Kalyan, Manohar said this is an issue that doesn't concern Janasena and it's a private matter involving and concerning only TDP.But at the same time, TDP leaders and supporters are arguing that JSP must be a lot more gracious and thankful towards Varma who put every single effort to help Kalyan win this Pithapuram seat in the recent election. It appears that the Pithapuram sacrifice issue and also the subsequent MLC election talk that is concerning the NDA alliance is creating a new political stir in Andhra Pradesh.

# AP Government Reclaims 12.51 Acres of Land in Major Anti-Fraud Action!



....In a decisive move against land fraud, the Andhra Pradesh government has reclaimed 12.51 acres of land in Visakhapatnam from Hayagreeva Farms and Developers. This plot, previously designated for elderly care facilities, was involved in a scam where it was unlawfully sold to various buyers. The land had been initially earmarked in 2008 for the development of housing for senior citizens and orphans. Following the Enforcement Directorate's (ED) investigation, which uncovered the fraudulent sale of the land generating illicit proceeds exceeding ?150 crore, the state government intervened. By issuing a Government Order (GO), they have now directed the District Collector of Visakhapatnam to take back the land and redirect its use for the public good.The ED's scrutiny into Hayagreeva Farms and Developers began after a complaint was lodged at the Arilova Police Station in Visakhapatnam, pointing to allegations of forgery, document tampering, and coercion in acquiring government-allotted land. Notably, the investigation ensnared several individuals, including Gadde Brahmaji, Gannamani Venkateswara Rao, and former YSRCP MP MVV Satyanarayana, probing into their involvement in the land scam. Subsequent raids on MVV Satyanarayana's properties in 2023 threw light on the acquisition of the contested land by Hayagreeva Farms and Developers in 2010 for a sum of ?5.63 crore, significantly below its then-market value of approximately ?30.25 crore as estimated by the AP Registration & Stamps Department. Further digging revealed that the accused had, from 2021, parceled the land into smaller plots, selling them off through deceitful agreements and sale deeds, thereby amassing over ?150 crore in illegal gains.As part of its clampdown on the fraudulent activities of Hayagreeva Farms and Developers, the Enforcement Directorate (ED) in Visakhapatnam took a significant step in February by provisionally attaching assets tied to the company. This included 14 immovable properties valued at ?42.03 crore and six movable properties worth ?2.71 crore, all confiscated under the Prevention of Money Laundering Act (PMLA), 2002. These properties were associated with various entities and individuals, such as MVV Builders, Hayagreeva Infratech Projects Limited, Gadde Brahmaji and his wife, Chilukuri Jagadeeswarudu, Chilukuri Radha Rani, Hayagreeva Projects, and Varanasi Dileep, cumulatively valued at ?44.75 crore. This action underscores the determined efforts by the authorities to dismantle the network associated with the land scam, ensuring that justice prevails.The Andhra Pradesh government's resolution to nullify the land allotment and prevent its misuse represents a commendable step towards safeguarding public lands from fraudulent transactions. This action not only demonstrates the government's commitment to upholding the law but also restores the land to its intended use for the community's benefit. By taking stringent measures against those involved in the scam, the government underscores the importance of maintaining integrity in land management and allocation, ensuring that such resources serve their rightful purpose in society

# Pushpa 2 Stampede: Sree Tej's Latest Health Update!



Sree Tej, the small child who was critically hurt in the December 5th stampede at the Pushpa 2 benefit show, is still in critical condition. His brain capabilities have not significantly improved, according to experts, despite receiving intense medical therapy for the past three months. Although his situation is still extremely troubling, his family and well-wishers are still holding out hope for a recovery.Doctors said Sree Tej can only open his eyes at the moment and has not regained consciousness or the ability to identify people. His medical team is looking into every therapeutic option due to his lack of cognitive reaction. His vital signs are stable, although it is unclear how far along he is in regaining consciousness.According to medical experts, Sree Tej is unable to eat on his own and is being fed via an endoscopic gastrostomy procedure. Doctors have been giving him frequent physiotherapy treatments to help him recuperate by trying to encourage movement in his body. But they stress that he will have a lengthy and difficult road to recovery.Safety concerns at large-scale movie screenings have been highlighted after the unfortunate episode at Pushpa 2, which resulted in Sree Tej's serious condition. More than three months have passed since the tragic catastrophe, and the movie was released on December 5. While conversations about more stringent crowd management procedures at similar concerts have accelerated, fans and industry insiders are still praying for his recovery. Everyone is still holding out hope that his health would improve as his treatment progresses.

# Tragic Death of Gujarat Man Highlights Dangers of Illegal Immigration to the US



Despite warnings from the central government against illegal entry into other countries, a tragic incident has occurred involving a Gujarat man, who lost his life while attempting to migrate to the US via an unauthorized route with his family. The journey, fraught with danger, ended fatally for Dilip Patel from Moyad village in Gujarat's Sabarkantha district. Patel embarked on this perilous trip hoping to establish a new life in the United States for himself and his family.Patel's journey began two months prior to the tragic event when he, along with his wife and child, traveled to Dubai on a tourist visa. From Dubai, they proceeded to Nicaragua, aiming to reach the US. However, while navigating the hazardous Dunki route, Patel, who suffered from diabetes, fell severely ill due to lack of access to his medication. His condition rapidly worsened, leading to a coma from which he never recovered, eventually resulting in his death.The dream of a better life in the US comes at a steep price for many, as highlighted by Patel's story. In his desperate bid for a new beginning, Patel approached an agent who demanded a staggering sum of Rs. 1 crore to facilitate the move for him and his family. To meet this demand, Patel sold his land, paying the hefty price in the hope of securing a prosperous future in America.The loss of Patel has left his family in a dire situation, stranded and grieving in a foreign land. The local police in Nicaragua have acknowledged their awareness of the incident but have yet to receive detailed information. Efforts are now underway, with assistance from the Ministry of External Affairs, to repatriate Patel's body to India, providing some closure to his bereaved family.This incident sheds light on the broader issue of illegal immigration, a matter that US President Donald Trump has addressed with increased vigor since his tenure began. Trump's administration has intensified efforts to identify and deport illegal immigrants, leading to the recent deportation of 104 Indians via military aircraft. This strict stance aims to deter individuals from undertaking such perilous journeys, highlighting the risks and consequences of attempting to enter the US through unauthorized means.In conclusion, the tragic demise of Dilip Patel underscores the perilous nature of illegal immigration routes and the extreme lengths individuals will go to in search of a better life. This incident serves as a stark reminder of the dangers and the need for potential migrants to heed warnings against such hazardous endeavors.

# Somu Veerraju's Record-Breaking MLC Nomination: A Multi-City, High-Cost Endeavor



The recent nomination for the Andhra Pradesh MLC election, which concluded at 3:30 PM on the previous day, witnessed an extraordinary event that might be recorded as the most expensive nomination in the state's history. The focal point of this unusual scenario was BJP candidate Somu Veerraju, whose nomination process involved an intricate series of steps, including the need for special flights. This-stakes endeavor underscored the complexities and the lengths political parties are willing to go to secure their candidates' positions.To be eligible for the nominated post, a candidate must have the A and B Forms issued by their party, bearing the signatures of the party's national and state presidents, as well as their own. However, a significant hiccup occurred when it was discovered that the B Form necessary for Veerraju's nomination was not available at the Andhra Pradesh BJP office. It was located in Hyderabad, with the document signed by BJP Chief Nadda, necessitating urgent action to transport it to Gannavaram.The documents required for Veerraju's nomination were rapidly transported from Hyderabad to Gannavaram via a special flight. Yet, this was only the beginning of the logistical challenges faced. The signature of AP BJP president Daggubati Purandeshwari was also required, presenting another hurdle as she was in Delhi attending the parliamentary session. Upon learning of the situation, Purandeshwari boarded another special flight to Gannavaram, demonstrating the lengths to which the party was willing to go to facilitate Veerraju's nomination.Despite the efforts to expedite Purandeshwari's arrival, time constraints became a critical issue. With the nomination deadline fast approaching, the BJP leadership took the decision to have BJP secretary Kasi Viswanadha Raju sign the documents on Purandeshwari's behalf. This swift adaptation to the unfolding situation allowed Veerraju to submit his nomination documents to the returning officer with just a mere 15 minutes to spare before the 3:30 PM deadline.The culmination of these events saw Purandeshwari arriving at the assembly after the documents were successfully submitted. She engaged with local leaders and alongside Veerraju, met with CM Chandrababu. The series of events leading up to the successful filing of Veerraju's nomination - involving not one, but two special flights, and a series of coordinated actions across different cities - highlighted the unprecedented resources and effort invested in this particular nomination. This has led to observations that Veerraju's nomination could very well be the most expensive in the history of Andhra Pradesh MLC elections.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM










# గోల్డెన్ ఛాన్స్ మిస్ చేసుకున్న టీమిండియా స్టార్ బ్యాటర్?



ఎంతగానో ఎదురు చూస్తూ వస్తోన్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 సీజన్ 18వ ఎడిషన్ పూర్తి షెడ్యూల్ విడుదలైంది. మార్చి 22వ తేదీన తొలి మ్యాచ్ జరుగనుంది. 2024లో ఐపీఎల్ టైటిల్ గెలుచుకున్న కోల్‌కత నైట్ రైడర్స్.. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరును ఢీ కొట్టనుంది. నైట్‌రైడర్స్ హోమ్ పిచ్ ఈడెన్ గార్డెన్స్ దీనికి వేదిక.2008 నాటి తొలి సీజన్ తరువాత ఈ రెండు జట్లు తొలి మ్యాచ్‌లో ఎదురుపడటం ఇదే తొలిసారి కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. మే 20వ తేదీన తొలి క్వాలిఫయర్ ఉంటుంది. 21వ తేదీన ఎలిమినేటర్, 23వ తేదీన రెండో క్వాలిఫయర్ షెడ్యూల్ అయ్యాయి. ఇక 25వ తేదీన ఫైనల్స్ మ్యాచ్ జరుగుతుంది. క్వాలిఫయర్ 1, ఎలిమినేటర్‌కు హైదరాబాద్ ఉప్పల్ స్టేడియం దీనికి ఆతిథ్యాన్ని ఇవ్వనుంది.మార్చి 23వ తేదీన అంటే రెండో రోజున తన తొలి మ్యాచ్ ఆడబోతోంది చెన్నై సూపర్ కింగ్స్. ముంబై ఇండియన్స్‌ను ఢీకొట్టనుంది. మళ్లీ మే 20వ తేదీన ఈ రెండు జట్లూ మరోసారి తలపడతాయి. మార్చి 8వ తేదీన చెపాక్ చిదంబరం స్టేడియంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో తలపడుతుంది సీఎస్‌కే. మళ్లీ మే 3వ తేదీన ఈ రెండు జట్లూ ఢీ కొడతాయి బెంగళూరు చిన్నస్వామి స్టేడియంలో.సన్‌రైజర్స్ హైదరాబాద్.. తన తొలి మ్యాచ్‌ను మార్చి 23వ తేదీన ఆడనుంది. తన హోమ్ పిచ్‌పై రాజస్థాన్ రాయల్స్‌ను ఢీ కొట్టనుంది. 27వ తేదీన లక్నో సూపర్ జెయింట్స్, ఏప్రిల్ 6వ తేదీన గుజరాత్ టైటాన్స్, 12న పంజాబ్ కింగ్స్, 23న ముంబై ఇండియన్స్, మే 5న ఢిల్లీ కేపిటల్స్, 10న కోల్‌కత నైట్ రైడర్స్‌ను ఎదుర్కొంటుంది. ఈ మ్యాచ్‌లన్నీ కూడా ఉప్పల్ స్టేడియంలోనే జరుగుతాయి.ఏప్రిల్ 5న ఢిల్లీ కేపిటల్స్, 11న కోల్‌కత నైట్‌రైడర్స్, 25న సన్‌రైజర్స్ హైదరాబాద్, 30న పంజాబ్ కింగ్స్, మే 12న రాజస్థాన్ రాయల్స్‌తో తలపడుతుంది సీఎస్‌కే. లీగ్ దశలో ముంబై ఇండియన్స్- రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్ల మధ్య ఒకే ఒక్క జరుగనుంది. ఏప్రిల్ 7వ తేదీన వాంఖెడే స్టేడియంలో ఈ రెండు జట్ల తలపడతాయి.ఐపీఎల్ గడువు సమీపిస్తోన్న నేపథ్యంలో జట్టు కేప్టెన్ ఎవరనేది తేల్చట్లేదు ఢిల్లీ కేపిటల్స్. కేప్టెన్సీ రేసులో కేఎల్ రాహుల్, అక్షర్ పటేల్ ఉన్నారు. కేఎల్ రాహుల్ తాజాగా దీన్ని తిరస్కరించాడు. కేప్టెన్సీ పట్ల తనకు పెద్దగా ఆసక్తి లేదని తేల్చి చెప్పాడు. ఫలితంగా అక్షర్ పటేల్‌ను సెలెక్ట్ చేయడం లాంఛనప్రాయమే అవ్వొచ్చు.కేఎల్ రాహుల్ ఇప్పటివరకు రెండు ఐపీఎల్ జట్లకు కెప్టెన్‌గా వ్యవహరించిన విషయం తెలిసిందే. 2020-2021 సీజన్‌లో పంజాబ్ కింగ్స్, 2022-2024 మధ్యకాలంలో లక్నో సూపర్ జెయింట్స్‌కు సారథిగా పని చేశాడు. కెప్టెన్‌గా మంచి ట్రాక్ రికార్డ్ ఉందతనికి. 64 మ్యాచ్‌లల్లో 31 గెలిచాడు. 31 మ్యాచ్‌లు ఓడిపోయాడు. రెండు టై అయ్యాయి. అతని విజయాల శాతం సుమారు 48.43.అతని నాయకత్వంలో- లక్నో సూపర్ జెయింట్స్ రెండుసార్లు ప్లేఆఫ్స్‌కు చేరుకుంది గానీ ఎలిమినేటర్ రౌండ్‌లో ఓడిపోయింది. అక్షర్ పటేల్ ఇప్పటివరకు ఏ ఐపీఎల్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించలేదు. ఢిల్లీ కేపిటల్స్‌లో కీలక ఆటగాడిగా ఎదిగాడు. ఈ సీజన్‌లో జట్టు పగ్గాలను అందుకోవడం ఖాయంగా కనిపిస్తోంది.ఢిల్లీ కేపిటల్స్ టీమ్‌లో కేఎల్ రాహుల్, హ్యారీ బ్రూక్, జేక్ ఫ్రేజర్-మెక్‌గుర్క్, కరుణ్ నాయర్, ఫాఫ్ డుప్లెసిస్, డోనోవన్ ఫెరీరా, అక్షర్ పటేల్, సమీర్ రిజ్వి, అశుతోష్ శర్మ, దర్శన్ నల్కండే, విప్రాజ్ నిగమ్, అజయ్ మండల్, మిచెల్ స్టార్క్, టీ నటరాజన్, కుల్‌దీప్ యాదవ్, మోహిత్ శర్మ, ముఖేష్ కుమార్, త్రిపురాన విజయ్, మాధవ్ తివారీ, మన్వంత్ కుమార్, దుష్మంత చమీరా ఉన్నారు.

# రచిన్ కాదు.. అసలైన ప్లేయర్ ఆఫ్ ది టోర్నీ అతనే: అశ్విన్

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో టీమిండియా విజేతగా నిలిచింది. అద్వితీయమైన ప్రదర్శనతో ఓటమెరుగని జట్టుగా టైటిల్‌ను ముద్దాడింది. ఫైనల్లో న్యూజిలాండ్‌ను ఓడించి ఛాంపియన్స్ ట్రోఫీ చరిత్రలోనే 3 టైటిళ్లు గెలిచిన జట్టుగా చరిత్ర సృష్టించింది. తుది పోరులో కెప్టెన్ ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్న రోహిత్ శర్మకు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'అవార్డు దక్కగా.. అత్యధిక పరుగులు చేసిన న్యూజిలాండ్ ప్లేయర్ రచిన్ రవీంద్రకు ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డ్ దక్కింది.అయితే ఈ రెండు అవార్డుల ఎంపికపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా శ్రేయస్ అయ్యర్‌ను ఎంపిక చేయాలని, ప్లేయర్ ఆఫ్ ది టోర్నీ అవార్డును వరుణ్ చక్రవర్తికి ఇవ్వాల్సిందని అభిప్రాయపడుతున్నారు. టీమిండియా మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ సైతం వరుణ్ చక్రవర్తికి ప్లేయర్ ఆఫ్ ది టోర్నీ అవార్డ్ ఇవ్వాల్సిందన్నాడు.'నా దృష్టిలో ఛాంపియన్స్ ట్రోఫీ ప్లేయర్ ఆఫ్ ది టోర్నీ వరుణ్ చక్రవర్తే. అతను టోర్నీ మొత్తం ఆడకపోయినా..ఆడిన మ్యాచ్‌ల్లో తీవ్ర ప్రభావం చూపాడు. వరుణ్ లేకపోతే టీమిండియా పరిస్థితి మరోలా ఉండేది. అతనో ఎక్స్ ఫ్యాక్టర్. ఫైనల్లో గ్లెన్ ఫిలిప్స్ ఔట్ చేసిన విధానం అద్భుతం. నేను జడ్జీనైతే ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డు వరుణ్ చక్రవర్తికే ఇచ్చేవాడిని. అందుకు అతను పూర్తి అర్హుడు.'అని అశ్విన్ తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా అభిప్రాయపడ్డాడు.ఈ టోర్నీలో మూడు మ్యాచ్‌లు ఆడిన వరుణ్ చక్రవర్తి 9 వికెట్లు పడగొట్టాడు. ఫైనల్లో రెండు కీలక వికెట్లు తీసాడు.

# నేను దెయ్యం కాదు, కానీ భయపడతారు!



ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో రూపొందుతున్న రాజాసాబ్ సినిమాపై అంచనాలు రోజు రోజుకు పెరుగుతున్నాయి. ఏప్రిల్‌లో విడుదల కావాల్సిన సినిమా వాయిదా పడ్డా కూడా అంచనాలు మాత్రం తగ్గడం లేదు. అంచనాలు పెంచడం కోసం, వీఎఫ్ఎక్స్ వర్క్‌ను మరింతగా క్వాలిటీగా తీసుకు రావడం కోసం దర్శకుడు మారుతి టైం తీసుకుంటున్నాడనే వార్తలు వస్తున్నాయి. ఆ విషయం పక్కన పెడితే సినిమాలో హీరోయిన్‌గా నటిస్తున్న నిధి అగర్వాల్ తాజాగా ఒక ఇంటర్వ్యూలో ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. రాజాసాబ్ సినిమాపై అంచనాలు పెంచుతూనే తన పాత్రను గురించి నిధి చెప్పుకొచ్చింది. తప్పకుండా ఇది ఒక మంచి సినిమాగా నిలుస్తుంది అనే నమ్మకంను ఆమె వ్యక్తం చేసింది.పాన్ ఇండియా రేంజ్‌లో రాజాసాబ్ సినిమాను విడుదల చేయబోతున్నారు. హిందీలో భూషన్ కుమార్ భారీగా విడుదల చేసేందుకు గాను సిద్ధంగా ఉన్నారని సమాచారం అందుతోంది. ఈ హర్రర్ కామెడీ సినిమాలో ముగ్గురు హీరోయిన్స్ నటిస్తున్నారు. మొదటగా మాళవిక మోహనన్ పాత్ర గురించి ప్రముఖంగా చర్చ జరిగింది. తాజాగా ఇంటర్వ్యూలో నిధి అగర్వాల్ చేసిన వ్యాఖ్యలతో అంచనాలు అటువైపు షిఫ్ట్ అవుతున్నాయి. నిధి అగర్వాల్ మాట్లాడుతూ... అంతా భావిస్తున్నట్లుగానే ఇది ఒక మంచి హర్రర్ రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా ఉంటుంది. సినిమా ప్రారంభం నుంచి చివరి వరకు ఆసక్తికర సన్నివేశాలతో సాగుతుంది అని చెప్పుకొచ్చింది.నిధి ఇంకా మాట్లాడుతూ... రాజా సాబ్ సెట్ అద్భుతంగా ఉంటుంది. నేను ఇప్పటి వరకు ఇలాంటి ఒక అహ్లాదకరమైన వాతావరణం ఉన్న సెట్‌ను చూడలేదు. ప్రభాస్ గారితో వర్క్ చేయడం అనేది జీవితం మొత్తానికి సరిపోయే అనుభవాలను, అనుభూతిని ఇస్తుంది. ఆయన ఒక అద్భుతమైన వ్యక్తి. ఆయన చాలా స్వీట్ పర్సన్ అని నిధి అగర్వాల్ చెప్పుకొచ్చింది. ఈ సినిమాలో తాను దెయ్యంగా కనిపించబోతున్నట్లు కొందరు భావిస్తున్నారు. తాను ఈ సినిమాలో దెయ్యం గా కనిపించబోవడం లేదు. అయితే తన పాత్ర కాస్త భయంకరంగా మాత్రం ఉంటుందని, తన పాత్ర సినిమాను చూసే ప్రేక్షకులను భయపెడుతుందని నిధి అగర్వాల్ చెప్పుకొచ్చింది.గ్లామర్ పాత్రకు భిన్నంగా ఉండటంతో పాటు ప్రభాస్ మార్క్ సినిమా ఇది కావడంతో అందుకు తగ్గట్లుగానే డీసెంట్‌గా ఉంటుంది అంటూ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చింది. నిధి అగర్వాల్ మరో వైపు పవన్ కళ్యాణ్ హీరోగా నటిస్తున్న హరి హర వీరమల్లు సినిమాలోనూ నటిస్తున్న విషయం తెల్సిందే. ఆ సినిమాకు సంబంధించిన ప్రమోషనల్ పోస్టర్‌లో నిధి అగర్వాల్ చాలా అందంగా కనిపించింది అంటూ కామెంట్స్ వచ్చాయి. అయితే రాజాసాబ్ సినిమాలోని నిధి అగర్వాల్ లుక్ మాత్రం ఇంకా రివీల్ కాలేదు. త్వరలోనే రాజాసాబ్ తన హీరోయిన్స్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకు వస్తాడేమో చూడాలి. ఈ రెండు సినిమాలు కాకుండా తమిళ్ స్టార్ హీరో సూర్యతో నిధి అగర్వాల్ నటించబోతుంది అనే వార్తలు వస్తున్నాయి.

# విడుదలకు ముందే హిట్ అయిన సినిమా వచ్చేది ఎప్పుడంటే..!




రాధిక ఆప్టే, అశోక్ పాఠక్, దేవ్ రాజ్, ఛాయా కదమ్ ముఖ్య పాత్రల్లో నటించిన 'సిస్టర్ మిడ్‌నైట్' సినిమా గత ఏడాది పలు ఫిల్మ్ ఫెస్టివల్స్‌లో సందడి చేసింది. ముఖ్యంగా కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో డైరెక్టర్స్ ఫోర్ట్‌నైట్ విభాగంలో వరల్డ్ ప్రీమియర్ వేశారు. అంతే కాకుండా పలు విభాగాల్లోనూ ఈ సినిమా అవార్డులకు నామినేట్ అయింది. అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించబడిన ఫిల్మ్ ఫెస్టివల్స్‌లో ప్రదర్శింపబడిన ఈ సినిమాను ఇండియాలో థియేటర్ల ద్వారా ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చేందుకు గాను ఏర్పాట్లు చేశారు. విడుదలకు ముందే హిట్ అయిన ఈ సినిమాను మార్చి 14న ప్రేక్షకుల ముందుకు తీసుకు రాబోతున్నారు.ఇప్పటికే సినిమాకు కావాల్సినంత ప్రమోషన్, పబ్లిసిటీ జరిగింది. కనుక సినిమాను చూడడానికి ప్రేక్షకులు ఆసక్తిగా ఉన్నారు. విభిన్నమైన జోనర్‌లో రూపొందిన ఈ సినిమాకు కరణ్ కాంధారి దర్శకత్వం వహించగా అన్నా గ్రిఫిన్ , అలస్టెయిర్ క్లార్క్ , అలాన్ మెక్‌అలెక్స్ సంయుక్తంగా నిర్మించారు. గత ఏడాదిలోనే సినిమాను థియేటర్ల ద్వారా విడుదల చేయాలని భావించినా కొన్ని కారణాల వల్ల ఆలస్యం అవుతూ వచ్చింది. అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటిన ఈ సినిమా ఇండియాలో థియేటర్ల ద్వారా విడుదల అయ్యి ఎలాంటి ఫలితాన్ని దక్కించుకుంటుంది అనే విషయం తెలియాలి అంటే ఈనెల 14 వరకు వెయిట్ చేయాల్సిందే.రాధిక ఆప్టే ఇప్పటి వరకు ఎన్నో విభిన్నమైన పాత్రల్లో నటించిన విషయం తెల్సిందే. ఆమె ఈ సినిమాలో మరోసారి విభిన్నమైన పాత్రను పోషించింది. ముఖ్యంగా ముక్కుకు గాయం అయి పెద్ద బ్యాండేజ్ వేసుకున్న పోస్టర్స్ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. నిరాశలో ఉన్న ఒక నవ వధువు ఏం చేసింది, ఆ పరిణామాలు ఏంటి అనేది సినిమా కథాంశంగా రూపొందించారు. పూర్తి స్థాయి వినోదాత్మకంగా సాగే ఈ సినిమాలో రాధిక ఆప్టే నటనకు మంచి మార్కులు దక్కాయి. ఒక సాధారణ అమ్మాయిగా రాధిక ఆప్టేను దర్శకుడు చూపించడంతో పాటు, ఆమె ఆలోచన విధానంను చూపించిన తీరు విమర్శకుల ప్రశంసలు దక్కించుకుంది.పలు అవార్డులు సొంతం చేసుకున్న సినిమాలు ఎక్కువ శాతం కమర్షియల్‌గా విజయాన్ని సొంతం చేసుకున్న దాఖలాలు తక్కువగా ఉంటాయి. కానీ సిస్టర్ మిడ్‌నైట్ మాత్రం ఇతర సినిమాలకు భిన్నంగా ఉంటుంది. కమర్షియల్ ఎలిమెంట్స్ పుష్కలంగా ఉండటంతో పాటు, యూత్ ఆడియన్స్‌ను ఆలోచింపజేసే విధంగా ఉంటుంది అంటూ మేకర్స్ చెబుతున్నారు. అందుకే అవార్డులు దక్కించుకోవడం మాత్రమే కాకుండా ప్రేక్షకుల అభిమానం సొంతం చేసుకుని అత్యధిక వసూళ్లను రాబడుతుంది అనే నమ్మకంను మేకర్స్ వ్యక్తం చేస్తున్నారు. విడుదల తేదీ సమీపిస్తున్న నేపథ్యంలో ప్రమోషన్ స్పీడ్ పెంచారు. విడుదలకు ముందే పలు అవార్డులు సొంతం చేసుకున్న ఈ సినిమా విడుదలైన తర్వాత వసూళ్లు ఏమేరకు రాబట్టేను అనేది చూడాలి.

# వాళ్ల స్ఫూర్తితోనే కియారా జర్నీ!



పెళ్లైన భామలకు..తల్లైన అమ్మలకు ఎంతటి డిమాండ్ ఉందో? చెప్పాల్సిన పనిలేదు. రెట్టింపు పారితోషికం అందుకుంటూ ఇండస్ట్రీలో కొనసాగుతున్నారు. ఈ క్రమంలో గర్భం దాల్చినా షూటింగ్ లకు అడ్డం కాదంటూ చిత్రీకరణల్లో యథావిధిగా పాల్గొంటున్నారు. దీపికా పదుకొణే, అలియాభట్ గర్భం దాల్చిన తర్వాత షూటింగ్ ల్లో పాల్గొన్న సంగతి తెలిసిందే. అలాగే రిలీజ్ సమయంలో ప్రచార కార్యక్రమాలకు హాజరయ్యారు.ఈ క్రమంలో కొన్ని రకాల ఇబ్బందులు ఎదురైనా వాటిని అధిగమించారు. తాజాగా కియారా అద్వాణీ కూడా అదే మార్గంలో కొనసాగుతుంది. ఇటీవలే కియారా గర్భందాల్చిన విషయాన్ని అధికారికంగా ప్రకటించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం కియారా రెండు సినిమాల షూటింగ్ లు పూర్తి చేయాల్సి ఉంది. బాలీవుడ్ లో వార్ 2లో, కన్నడలో టాక్సిక్ చిత్రంలోనూ నటిస్తోంది. రెండు ఆన్ సెట్స్ లో ఉన్నాయి.రెండు సినిమాల షూటింగ్ లు కూడా సవాల్ తో కూడుకున్నవే. రెండు భారీ యాక్షన్ చిత్రాలు కావడంతో? కియారా పై కూడా స్టంట్స్ చేయాల్సి వస్తోంది. అలాగని కియారా రిలాక్స్ అవ్వలేదు. గర్భం దాల్చిన తగిన జాగ్రత్తలు తీసుకుని షూటింగ్ లో పాల్గొంటుంది. దీపికా పదుకొణే కల్కి 2898 కోసం, అలియాభట్ ఓ హాలీవుడ్ లో యాక్షన్ సన్నివేశాల కోసం ఇలాగే చిత్రీకరణలో పాల్గొంది.అదే తరహాలో కియారా కూడా సెట్స్ కి హాజరవుతుంది. అయితే యూనిట్ కూడా ఆమెకు అవసరమైన అన్ని వసుతులు కల్పిస్తుంది. సెట్స్ లో డాక్టర్, అంబులెన్స్, ఎమర్జెన్సీ చికిత్సకు అవసరమైన సరంజామా అంతా సిద్దం చేసి పెడుతుంది. సెట్స్ లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల చర్యలు ఆయా యూనిట్లు తీసుకుంటున్నాయి.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM